APTEL/2023/88044

తెలుగు దినపత్రిక

# పీపుల్స్ మోటివేషన్
People's Motivation

ఆంధ్రప్రదేశ్ / తెలంగాణ

సంపుటి : 01 | సంచిక : 52 | ఎడిటర్ : ఎం. రమేష్ | మంగళవారం, సెప్టెంబర్ 10, 2024 | పేజీలు : 08 | వెల రూ. 5.00/-

## సుద్దగడ్డవాగు సమస్యకు..
# శాశ్వత పరిష్కారం

**కాకినాడ,సెప్టెంబర్9(పీపుల్స్ మోటివేషన్):**

సుద్దగడ్డ వాగు సమస్యకు శాశ్వత పరిష్కారం చూపిస్తామని ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ చెప్పారు. కాకినాడ జిల్లాలోని గొల్లప్రోలు మండలంలో పర్యటించిన పవన్.. ఏలేరు రిజర్వాయర్ పరిస్థితిపై కలెక్టర్‌తో మాట్లాడారు. ముంపు ప్రాంతాల వారిని సురక్షిత ప్రాంతాలకు తరలించాలని ఆదేశించారు. బుడమేరు గురించి మాట్లాడుతూ.. బుడమేరు ఆక్రమణకు పాల్పడిన వారితో మాట్లాడాలి. ఆక్రమణ స్థలం అని తెలియక కొన్నవారు కూడా ఉన్నారు. అందరితో మాట్లాడి చర్యలు తీసుకుంటే మంచిది. నదులు, వాగుల ప్రాంతాల్లోని కట్టడాలపై ప్రజల్లో చైతన్యం రావాలని పవన్ అన్నారు. ఏలేరు వరద ముంపు కారణంగా గొల్లప్రోలులో నీట మునిగిన జగనన్న కాలనీ , పంట పొలాలను ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ పరిశీలించారు. ముఖ్యంగా ఏలేరుకు దిగువన గల సుద్దగడ్డవాగుకు వరద పోటెత్తడంతో స్థానిక కాలనీలు అన్నీ నీటిలో మునిగిపోయాయి. పడవలో వెళ్లి ముంపు ప్రాంతాలను పవన్ పరిశీలించారు. సుద్ధగడ్డ వాగు సమస్యకు ఇక్కడి ఎమ్మెల్యేగా పూర్తి స్థాయి పరిష్కారం చూపుతానని పవన్ కల్యాణ్ స్థానికులకు హామీ ఇచ్చారు. గత ప్రభుత్వం

- మిగతా 2లో..



**ముంపు ప్రాంతాల వారిని సురక్షిత ప్రాంతాలకు తరలింపు**
**నదీప్రాంతాల్లో నివాసాలపై ప్రజల్లో చైతన్యం రావాలి**
**బుడమేరు ప్రాంత ఆక్రమణలపై చర్యలు తీసుకోవాల్సిందే**
**గొల్లప్రోలు పర్యటనలో డిప్యూటీ సిఎం పవన్ కల్యాణ్**



## చంద్రబాబు నాయుడు పాలన అందరికీ ఆదర్శవంతం: రాష్ట్ర మంత్రి టీజీ భరత్

**కర్నూలు, సెప్టెంబర్ 9 (పీపుల్స్ మోటివేషన్):-**



చంద్రబాబు నాయుడు అభివృద్ధి, సంక్షేమం, సామాజిక న్యాయం ధ్యేయంగా పాలన చేశారని.. నీతి, నిజాయితీ, చట్టబద్దత, పారదర్శకత ఆయన ప్రత్యేకత అని రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టీజీ భరత్ అన్నారు. చంద్రబాబును అక్రమ అరెస్టు చేస్తే వర్గాలకు అతీతంగా రాష్ట్ర ప్రజలందరూ ఖండించారని గుర్తు చేశారు. అన్ని రాజకీయ పార్టీలు సంఘీభావం ప్రకటించాయని.. దేశవ్యాప్తంగా మద్దతు పలికారని చెప్పారు. అరెస్టు అయిన ఏ రాజకీయ నేతకు ఇలాంటి సంఘీభావం రాలేదంటే అతిశయోక్తి కాదన్నారు. 4 దశాబ్దాలుగా ప్రజల సంక్షేమం, అభివృద్ధే ధ్యేయంగా పనిచేస్తూ ఎటువంటి మచ్చ లేని చంద్రబాబునాయుడుని వైసీపీ ప్రభుత్వం తప్పుడు కేసులతో అక్రమంగా అరెస్టు చేసి ఏడాది అయిన నేపథ్యంలో మంత్రి టి.జి భరత్ ఒక ప్రకటన విడుదల చేశారు. ఏ తప్పూ చేయకపోయినా అవినీతికి పాల్పడినట్లు, ఎటువంటి ఆధారం లేకపోయినా వైసీపీ ప్రభుత్వం అక్రమంగా అరెస్టు చేసి ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేశారని మంత్రి టీజీ భరత్ అన్నారు. అవినీతి, అక్రమాలను ప్రశ్నిస్తే కేసులు, నిలదీస్తే అక్రమ అరెస్టులుగా గత అయిదేళ్ల పాలన సాగిందన్నారు. చంద్రబాబు అక్రమ అరెస్టుకు నిరసనగా 70 దేశాల్లో తెలుగు ప్రజలు ఉప్పెనలా నిరసన తెలియజేశారని గుర్తు చేశారు. యువతకు ఉపాధి కల్పించాలనే లక్ష్యంతో ఏర్పాటు చేసిన స్కిల్ డెవలప్‌మెంట్‌లో మొదట రూ.3 వేల కోట్ల అవినీతి అని, ఆ తర్వాత రూ.300 కోట్లు అని, ఆ తర్వాత రూ.30 కోట్లు అని.. చివరికి 3 పైసలు కూడా అవినీతికి పాల్పడినట్లు నిరూపించలేకపోయారని మంత్రి భరత్ అన్నారు.

## టెర్రరిస్టు పాలనను తలపించేలా అయిదేళ్ల వైసిపి పాలన

**మంత్రివర్యులు ఎన్ఎండి ఫరుక్**
**చంద్రబాబును అక్రమ అరెస్టుకు ఏడాది**

**నంద్యాల, సెప్టెంబర్ 9 (పీపుల్స్ మోటివేషన్):-**



చంద్రబాబు అభివృద్ధి, సంక్షేమం, సామాజిక న్యాయం ధ్యేయంగా పాలన చేశారని నీతి, నిజాయితీ, చట్టబద్ధత, పారదర్శకత చంద్రబాబు ప్రత్యేకత అని అందుచేతనే చంద్రబాబు అక్రమ అరెస్టు చేస్తే అన్ని వర్గాలకు అతీతంగా రాష్ట్ర ప్రజలందరూ ఖండించారని ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర న్యాయశాఖ మరియు మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్ అన్నారు. ఈ సందర్భంగా మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్ మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు అరెస్టు అయినప్పుడు అన్ని రాజకీయ పార్టీలు సంఘీభావం ప్రకటించాయని దేశవ్యాప్తంగా మద్దతు పలికాయని 70 దేశాలలో చంద్రబాబుకు సంఘీభావంగా ప్రదర్శనలు చేశారన్నారు. విడుదలైన రోజు రాజమండ్రి నుంచి విజయవాడ చేరడానికి రాత్రంతా జనం రోడ్డుపై జాగారం చేసి చంద్రబాబుకు స్వాగతం పలకడం వల్ల తెల్లవారేదాకా అంటే 12 గంటలు పట్టిందన్నారు. అరెస్ట్ అయినా ఏ రాజకీయ నేతకు ఇలాంటి సంఘీభావం లేదంటే అతిశయోక్తి కాదని మంత్రి ఫరూక్ తెలిపారు.

**టెర్రరిస్ట్ పాలనను తలపించేలా జగన్ పాలన..**

జగన్ తన లూటీ నుండి ప్రజల దృష్టి మళ్ళించడానికి అధికారంలోకి రాగానే చంద్రబాబునాయుడు లక్ష్యంగా రాజధాని భూముల్లో ఇన్ సైడర్ ట్రేడింగ్ , ఇన్నర్ రింగ్ రోడ్డు , స్కిల్ డెవలప్మెంట్ లో అక్రమాలంటూ తప్పుడు కేసులు నమోదు చేశారని వారి ఆరోపణలకు కనీస ఆధారాలు చూపలేకపోయారన్నారు . అయితే ఐదేళ్ల జగన్ పాలనలో చంద్రబాబు నాయుడు గారుపై 12 కు పైగా తప్పుడు కేసులు నమోదు చేశారని. విజిలెన్స్ అండ్ ఎన్ ఫోర్స్ మెంట్ విభాగాధిపతిగా ఉన్న కొల్లి రఘురామిరెడ్డి , చంద్రబాబు నాయుడు , నారా లోకేష్ గార్లను వేధించడమే లక్ష్యంగా పనిచేశారన్నారు . సిట్ ఇంచార్జి రఘురామిరెడ్డిని నియమించి ఫైబర్ నెట్ , స్కిల్ , అమరావతి కేసుల్లో టిడిపి నేతలకు వేధించేందుకు ప్రయత్నించారన్నారు

**అభివృద్ధి లక్ష్యంగా కూటమిపాలన..**

కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే నవ్యాంధ్రప్రదేశ్ పునర్నిర్మాణమే లక్ష్యంగా పనిచేస్తుందని . వృద్ధాప్య పింఛన్ 4000 పెంచడం , 16347 ఉద్యోగాలతో మెగా డీఎస్సీ , ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దు , అన్న క్యాంటీన్లు పునరుద్ధరణ , ప్రజా రాజధాని అమరావతి , పోలవరం నిర్మాణం , ప్రకృతి విపత్తుల సమర్థ నిర్వహణ వంటి వాటిపై దృష్టి పెట్టడం జరిగిందన్నారు . ఐదేళ్ల జగన్ పాలన లూటీలు , నేరాలు , కక్షలకు , కార్పన్యాలతో కాలం వెలబుచ్చితే , కూటమి ప్రభుత్వం రాష్ట్ర అభివృద్ధి లక్ష్యంగా ముందుకెళుతుందని మంత్రి ఫరూక్ తెలియజేశారు.

## వరద ప్రాంతాల్లో శానిటేషన్‌పై దృష్టి

**కొన్ని ప్రాంతాల్లో ఇంకా నిల్వ ఉన్న నీరు**
**వరద ప్రాతాల్లో పర్యటించిన మంత్రి నారాయణ**



**విజయవాడ,సెప్టెంబర్9(పీపుల్స్ మోటివేషన్):**

విజయవాడలోని పాయకపురంలో వరద ముంపు ప్రాంతాల్లో మున్సిపల్ శాఖ మంత్రి పొంగూరు నారాయణ సోమవారం పర్యటించారు. రైతు బజార్ రోడ్డులో వరద నీరు ఉన్న ప్రాంతాల్లో బాధితులను పరామర్శించి మంత్రి ధైర్యం చెప్పారు. పారిశుద్ధ్య పనులు జరుగుతున్న తీరును పరిశీలించారు. శానిటేషన్‌లో భాగంగా డ్రైనేజీపై బ్లీచింగ్ చల్లారు. ఈ సందర్భంగా మంత్రి నారాయణ మాట్లాడుతూ... పాయకాపురంలో కొన్ని ప్రాంతాల్లో నీరు ఇంకా నిల్వ ఉందని అన్నారు. రేపు సాయంత్రానికి మొత్తం నీరు తగ్గిపోతుంవని చెప్పారు. నీరు తగ్గిన 24 గంటల్లోగా సాధారణ పరిస్థితి తీసుకు వస్తామని హామీ ఇచ్చారు. వరద తగ్గిన ప్రాంతాల్లో మంగళవారం నాటికి కల్లా శానిటేషన్ పూర్తి అవుతుందని మంత్రి పొంగూరు నారాయణ తెలిపారు. ఇవాళ రాత్రికి చాలా ప్రాంతాల్లో శానిటేషన్ పనులు పూర్తి చేస్తామని అన్నారు. మళ్లీ తిరిగి వర్షం రావడంతో కొంత పనులకు అంతరాయం కలిగిందని అన్నారు. డ్రైనేజ్ పనులపై కూడా పూర్తి స్థాయిలో దృష్టి పెట్టామని మంత్రి పొంగూరు నారాయణ తెలిపారు. నీరు నిల్వ ఉన్నప్పటికీ చెత్తను తొలగించకుంటే అంటు వ్యాధులు వస్తాయని తెలిపారు. అందుకే నీటిలో ఉన్న చెత్తను తొలగిస్తున్నామని అన్నారు. వైద్యారోగ్య శాఖతో కలిసి హెల్త్ క్యాంప్‌లు నిర్వహిస్తున్నామని మంత్రి పొంగూరు నారాయణ వెల్లడించారు.



## భారీ వర్షాలతో తెలంగాణకు తీవ్ర నష్టం

**కూలిపోయిన, దెబ్బతిన్న వారికి ఇందిరమ్మ ఇండ్లు**
**ప్రతి కుటుంబానికి రూ.16,500 ఆర్థిక సహాయం**
**మృతుల కుటుంబానికి ఇందిరమ్మ ఇల్లుతో పాటు రూ. 5 లక్షలు**
**ముపునకు గురైన ప్రతి ఎకరానికి రూ. 10 వేల ఆర్థిక సహాయం**
**తడిచిన ప్రతి గింజను కొనుగోలు చేస్తాం**
**యుద్ధప్రతిపాదికన తాత్కాలికంగా రహదారుల మరమత్తులు**
**డాక్యుమెంట్స్ కొట్టుకుపోయాయని ఆందోళన చెందొద్దు**
**ప్రతి పోలీసు స్టేషన్లో ఫిర్యాదుల కోసం ప్రత్యేక కౌంటర్**
**భారీ వర్షాలు, వరదలపై ఉన్నత స్థాయి సమీక్ష సమావేశం**
**చివరి బాధితుని వరకు సహాయం అందిస్తాం**
**రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి**

2

తెలుగు దినపత్రిక
పీపుల్స్ మోటివేషన్
People's Motivation



# బీసీ కమిషన్ చైర్మన్‌గా నిరంజన్ బాధ్యతలు

**హైదరాబాద్, సెప్టెంబర్ 9(పీపుల్స్ మోటివేషన్):**

బీసీ కమిషన్ చైర్మన్ గా కాంగ్రెస్ సీనియర్ నేత నిరంజన్ బాధ్యతలు తీసుకున్నారు. అలాగే సభ్యులుగా రాపోలు జయప్రకాశ్, తిరుమలగిరి సురేందర్, బాలలక్ష్మి లు సోమవారం ప్రమాణ స్వీకారం చేశారు. ఖైరతాబాద్ లోని కమిషన్ కార్యాలయంలో జరిగిన ఈ పదవీ ప్రమాణ స్వీకారానికి రాష్ట్ర నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తోపాటు ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన, వీ హనుమంత రావు, బీసీ కమిషన్ అధికారులు హాజరయ్యారు. వీరిని మంత్రి తదితరులు అభినందిచారు.

# సిఎం రేవంత్‌ను కలిసిన సిపి ఆనంద్

**హైదరాబాద్, సెప్టెంబర్ 9(పీపుల్స్ మోటివేషన్):**

హైదరాబాద్ పోలీస్ కమిషనర్‌గా నియమితులైన సివి ఆనంద్ సిఎం రేవంత్ రెడ్డిని సోమవారం కలిశారు. మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందచేశారు. జూబ్లీహిల్స్ నివాసంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా హైదరాబాద్ సీపీ సీవీ ఆనంద్ కలిశారు. బాధ్యతలు తీసుకునేముందు కలియడం విశేషం. ఇటీవలే ఆయన కమిషనర్‌గా నియమితులయ్యారు. ఇంతకాలం ఎసిబి డిజిగా ఉన్నారు. గతంలోనూ హైదరాబాద్ సిపిగా పని చేశారు.

# ఫిరాయింపు ఎమ్మెల్యేలపై అనర్హత వేటు

**పార్టీ మారిన వారిపై క్రిమినల్ కేసులు పెట్టాలి**
**కాంగ్రెస్ ప్రభుత్వంలో తాము భాగస్వాములం కాము**
**సిపిఐ కార్యదర్శి కూనంనేని సంచలన వ్యాఖ్యలు**

**హైదరాబాద్,సెప్టెంబర్9(పీపుల్స్ మోటివేషన్):**

పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేలపై అనర్హత వేటు వేసి, క్రిమినల్ కేసులు పెట్టాలని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు అన్నారు. ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్‌పై తెలంగాణ హైకోర్టు ఇచ్చిన తీర్పుహైకోర్టు తీర్పుపై ఆయన స్పందించారు. కోర్టు తీర్పుకు అనుగుణంగా పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేలపై స్పీకర్ వెంటనే నిర్ణయం తీసుకోవాలని డిమాండ్ చేశారు. రాజీనామా చేయకుండా పార్టీ మారితే ప్రజలను మోసం చేసినట్లుగా భావించాన్నారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో ఇలాంటి వాటికి తావు ఉండకూడదన్నారు. తెలంగాణ హైకోర్టు తీర్పు ప్రజాస్వామ్యాన్ని, రాజ్యాంగ స్ఫూర్తిని నిలబెట్టే విధంగా ఉందని పేర్కొన్నారు. భవిష్యత్‌లో ఇలాంటివి జరగకుండా చూసుకోవాల్సిన బాధ్యత ప్రజాస్వామికులపై ఉందన్నారు. ఇకపోతే ప్రభుత్వంలో సీపీఐ భాగస్వామ్యం కాదంటూ ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు సంచలన వ్యాఖ్యలు చేశారు. సోమవారం మీడియాతో మాట్లాడుతూ.. ఎన్నికల్లో కాంగ్రెస్‌తో కలసి పోటీ మాత్రమే చేశామని స్పష్టం చేశారు. పార్టీ మారిన ఎమ్మెల్యేల పదవిని వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. పార్టీ మారిన ఎమ్మెల్యేలపై క్రిమినల్ కేసులు పెట్టాలన్నారు. సెప్టెంబర్ 17ను అధికారికంగా నిర్వహించటానికి కాంగ్రెస్ ప్రభుత్వం భయపడుతోందన్నారు. ప్రభుత్వంలో భాగస్వామ్యం అయితే సెప్టెంబర్ 17ను అధికారికంగా నిర్వహించే వాళ్ళమని తెలిపారు. కేంద్రం తెలంగాణ రాష్ట్రంపై వివక్ష చూపొద్దని విజ్ఞప్తి చేశారు. మానవత్వంతో కేంద్రం రాష్ట్రానికి సహాయం చేయాలన్నారు. జాతీయ విపత్తు కింద తెలంగాణకు కేంద్రం 6వేల కోట్లు ఇవ్వాలని... కానీ తమ అంచనా ప్రకారం 10,000 కోట్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఇళ్లు కూలిపోయిన, దెబ్బతిన్న ఇళ్లకి, పంట నష్టానికి రూ.10వేలు సరిపోవన్నారు. నష్టపోయిన దానిలో కనీసం సగం అయిన ఇవ్వాలన్నారు. మావోయిస్టులు ఏమైనా రాక్షసులా? నక్సల్‌పై అమిత్ షాకు ఎందుకంత కక్ష అని ప్రశ్నించారు. మావోయిస్టులతో చర్చలు జరపాలన్నారు. మావోయిస్టుల విషయంలో కేంద్రం మాయలో పడి రాష్ట్ర ప్రభుత్వం తప్పులు చేయకూడదని హితవుపలికారు. సెప్టెంబర్ 11నుంచి 17వరకు రైతాంగ సాయుధ పోరాట వారోత్సవాలు జరుపుతామన్నారు. సెప్టెంబర్ 21వ తేదిన భారీ బహిరంగ సభ ఉంటుందని కూనంనేని సాంబశివరావు వెల్లడించారు.

# సికింద్రాబాద్, చర్లపల్లి స్టేషన్ల అభివృద్ధి

హైదరాబాద్,సెప్టెంబర్9(పీపుల్స్ మోటివేషన్): సికింద్రాబాద్ రైల్వేస్టేషన్, చర్లపల్లి రైల్వే టర్మినల్స్‌కు వెళ్లే రోడ్ల విస్తరణకు రాష్ట్ర ప్రభుత్వ సంపూర్ణ సహకారం అందించాలని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి పేర్కొన్నారు. ఈ మేరకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కిషన్ రెడ్డి బహిరంగ లేఖ రాశారు. తెలంగాణ రాష్ట్రంలో మౌలిక వసతుల అభివృద్ధిపై కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించి.. పదేళ్లుగా ఈ దిశగా చర్యలు తీసుకుంటుందని తెలిపారు. రాష్ట్రంలో రైల్వే రంగం అభివృద్ధి మిషన్ మోడ్‌లో పూర్తవుతోందన్నారు. కొత్త రైల్వే లైన్లు, డబ్లింగ్, ట్రిప్లింగ్, క్వాడ్రప్లింగ్ తో పాటు లైన్ల ఎలక్ట్రిఫికేషన్ పనులు, 40కి పైగా స్టేషన్ల అభివృద్ధి పనులు శర వేగంగా జరుగుతున్నాయని లేఖలో వివరించారు. ఇందులో భాగంగానే.. నగరంలో ఉన్న సికింద్రాబాద్, కాచిగూడ, నాంపల్లి స్టేషన్లకు పెరుగుతున్న రద్దీని దృష్టిలో ఉంచుకుని.. నగర శివార్లలోని చర్లపల్లిలో రూ.415 కోట్లతో కొత్త రైల్వే టర్మినల్ నిర్మాణం వేగవంతంగా పూర్తవుతోందన్నారు. హైదరాబాద్‌కు సంబంధించిన ప్యాసింజర్, గూడ్స్ రైళ్ల రాకపోకలకు చర్లపల్లి రైల్వే టర్మినల్ కేంద్రం కానుందన్నారు. దక్షిణమధ్య రైల్వే కేంద్రమైన సికింద్రాబాద్ రైల్వేస్టేషన్‌ను రూ.715 కోట్లతో అంతర్జాతీయ విమానాశ్రయం స్థాయిలో తీర్చిదిద్దుతున్న విషయాన్ని గుర్తు చేశారు. వచ్చే ఏడాది చివరి నాటికల్లా అత్యాధునిక వసతులతో ప్రజలకు ఈ రైల్వే స్టేషన్‌ను అంకితం చేసేందుకు ఏర్పాట్లు ముమ్మరంగా సాగుతున్నాయని చెప్పారు. అయితే రైల్వేస్టేషన్‌కు ప్రయాణికులు వచ్చి, పోయే మార్గాలు చాలా ఇరుకుగా ఉన్నాయని గుర్తు చేశారు. రేథ్గి÷ల్ బస్ స్టేషన్, అల్ఫా హోటల్ మధ్యనున్న రోడ్డు ఇరుకుగా ఉన్న కారణంగా.. రైల్వేస్టేషన్‌కు వచ్చే ప్రయాణికులకు ట్రాఫిక్ ఇబ్బందులు ఎదురవుతున్నాయని తెలిపారు. ఈ విషయంలో చొరవచూపాలని ముఖ్యమంత్రిని కోరారు. తెలంగాణలో రైల్వేల అభివృద్ధికి కేంద్రం చేపడుతున్న చర్యలకు ఈ సహకారం ఎంతో ఉపయోగపడుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

# సుద్దగడ్డ వాగు సమస్యకు శాశ్వత పరిష్కారం

మొదటి పేజీ తరువాయి

జగనన్న కాలనీల పేరుతో చేసిన తప్పులకు ప్రజలు నష్టపోయారన్నారు. ఆ తప్పులను కూటమి ప్రభుత్వంలో మేము సరి చేయాల్సిన అవసరం ఏర్పడిందని అన్నారు. ఏలేరు రిజర్వాయర్ వరద పరిస్థితిపై ఎప్పటికప్పుడు సమీక్షించి తగు సూచనలు ఇస్తున్నామన్నారు. ప్రజల బాధలు స్వయంగా పరిశీలించేందుకే ఆరోగ్యం సరిగా లేకపోయినా క్షేత్రస్థాయి పరిశీలనకు వచ్చానని చెప్పారు. గత ప్రభుత్వంలో పంచాయతీలు పూర్తిగా నిర్వీర్యం అయ్యే పరిస్థితి వచ్చిందని.. కష్టాల్లో ఉన్న పంచాయతీలను ఆదుకోవడం బాధ్యతగా తీసుకున్నానని పవన్ పేర్కొన్నారు. బుడమేరుకు సంబంధించిన అక్రమ నిర్మాణాలపై హైడ్రా వంటి వ్యవస్థ కంటే ముందుగా ఆక్రమణలు చేసిన వారితో మాట్లాడాలని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ స్పష్టం చేశారు. బుడమేరు ఆక్రమణలు చాలా మంది తెలిసో తెలియకో చేసిన వారు ఉన్నారని ఆయన అన్నారు. ఆక్రమణ స్థలం అని తెలియక కొన్నవారు కూడా ఉన్నారన్నారు. ముందుగా ఆక్రమణలు గుర్తించి అందరితో కలిసి కూర్చుని మాట్లాడి చర్యలు తీసుకుంటే మంచిది అన్నది తన వ్యక్తిగత అభిప్రాయమని పవన్ చెప్పుకొచ్చారు. నదీ పరివాహక ప్రాంతాలు, వాగు పరివాహక ప్రాంతాల్లో కట్టడాలపై ప్రజల్లో చైతన్యం రావాలన్నారు. అనుకోకుండా వచ్చిన భారీ వర్షాలతోనే ఈ పరిస్థితి ఏర్పడిందన్నారు. రాష్ట్రమంతటా ఈ వర్షాలున్నాయని పవన్ కల్యాణ్ వెల్లడించారు. వరద విపత్తు నుంచి కోలుకోవడానికి విజయవాడకు కాస్త సమయం పట్టొచ్చని.. అమెరికా వంటి అభివృద్ధి చెందిన దేశాలలో కూడా వరదలు విపత్తులు వచ్చిన వేళ కోలుకోవడానికి సమయం పడుతుందని ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ స్పష్టం చేశారు.

# భారీ వర్షాలతో తెలంగాణకు తీవ్ర నష్టం

**కూలిపోయిన, దెబ్బతిన్న వారికి ఇందిరమ్మ ఇండ్లు**
**ప్రతి కుటుంబానికి రూ.16,500 ఆర్థిక సహాయం**
**మృతుల కుటుంబానికి ఇందిరమ్మ ఇల్లుతో పాటు రూ. 5 లక్షలు**
**ముపునకు గురైన ప్రతి ఎకరానికి రూ. 10 వేల ఆర్థిక సహాయం**
**తడిచిన ప్రతి గింజను కొనుగోలు చేస్తాం**
**యుద్ధప్రతిపాదికన తాత్కాలికంగా రహదారుల మరమత్తులు**
**డాక్యుమెంట్స్ కొట్టుకుపోయాయని ఆందోళన చెందొద్దు**
**ప్రతి పోలీసు స్టేషన్లో ఫిర్యాదుల కోసం ప్రత్యేక కౌంటర్**
**భారీ వర్షాలు, వరదలపై ఉన్నత స్థాయి సమీక్ష సమావేశం**
**చివరి బాధితుని వరకు సహాయం అందిస్తాం**
**రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి**

**హైదరాబాద్, సెప్టెంబర్ 9(పీపుల్స్ మోటివేషన్):**

వరద ప్రభావిత ప్రాంతాలలో యుద్ధ ప్రతిపాదికన బాధితులకు సహాయం అందించాలని మంత్రి శ్రీనివాస్ రెడ్డి అధికారులను ఆదేశించారు. బాధితులకు ఈ ప్రభుత్వం పూర్తిగా అండగా ఉంటుందని ఎవరూ ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని చివరి బాధితుని వరకు సహాయం అందిస్తామని ప్రకటించారు. భారీ వర్షాలు, వరదలకు రాష్ట్రం తీవ్రంగా నష్టపోయిందని 33 జిల్లాలను వర్షాప్రభావిత జిల్లాలుగా ప్రకటించామని తెలిపారు.తెలంగాణ వ్యాప్తంగా ఇటీవల కురిసిన భారీ వర్షాలు, వరదల ప్రభావంపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచన మేరకు రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సోమవారం సచివాలయంలో ఉన్నత స్థాయి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమీక్షలో ముఖ్యమంత్రిసలహాదారులు వేం నరేందర్ రెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, విపత్తుల నిర్వహణ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అరవింద్ కుమార్ తదితరులు పాల్గొన్నారు. మున్సిపల్, వ్యవసాయ, పంచాయితీరాజ్, విద్యుత్, విద్య, రోడ్లు, హౌసింగ్, ఇరిగేషన్ అధికారులు ఈ సమీక్షలో పాల్గొన్నారు. ఆయా శాఖలకు సంబంధించి ఎంత నష్టం జరిగింది, ఎన్ని నిధులు కావల్సిన అంశాలపై పకడ్బంధిగా అంచనా వేయాలని సూచించారు. కేంద్రానికి ప్రతిపాదించే నివేదికలలో పొందుపరచవలసిన అంశాలను క్షుణ్ణంగా పరిశీలించి తయారు చేయాలని అధికారులకు సూచించారు. అలాగే వరద ప్రాంతాలలో ఎనుమరేషన్ కూడా పక్కాగా జరగాలని సూచించారు. ఆయా శాఖల పరంగా జరిగిన నష్టాన్ని ఈ సందర్భంగా అధికారులు మంత్రికి వివరించారు.



భారీ వర్షాల వల్ల రాష్ట్రవ్యాప్తంగా ఇప్పటివరకు 33 మంది మృతి చెందారని ఇందులో ప్రధానంగా ఖమ్మంలో 6 మంది, కొత్తగూడెంలో 5 మంది, ములుగులో 4 మంది, కామారెడ్డిలో ముగ్గురు, వనపర్తిలో ముగ్గురు చనిపోయారని అధికారులు మంత్రికి వివరించారు. మృతి చెందిన వారి కుటుంబాలకు రూ.5 లక్షల చొప్పున ఆర్థిక సహాయంతో పాటు ఇందిరమ్మ ఇల్లు మంజూరు పత్రాన్ని కూడా అందచేయాలని అధికారులను మంత్రి ఆదేశించారు. వరదల వల్ల రాష్ట్రవ్యాప్తంగా వేలాది ఇండ్లు పూర్తిగా పాక్షికంగా కూలిపోయాయి. వీటిని వెంటనే గుర్తించి బాధితులకు రూ. 5 లక్షల రూపాయలతో ఉచితంగా ఇందిరమ్మ ఇళ్ళు నిర్మించి ఇవ్వాలని కలెక్టర్లను ఆదేశించారు. ఇందుకు సంబంధించి పక్రియను వెంటనే ప్రారంభించాలని సూచించారు. వర్షాలలో దెబ్బతిన్న ప్రతి ఇంటికీ రూ.16,500 చొప్పున సహాయం అందిస్తున్నామని తెలిపారు. ఎలాంటి అవినీతి, అక్రమాలకు ఆస్కారం లేకుండా వరద సహాయం పూర్తిగా ఆ÷-లనైన్ ద్వారానే బాధితుల అక్కౌంట్లోకి జమ చేస్తున్నామని వెల్లడించారు. వరద సమయంలో గౌరవ ముఖ్యమంత్రి వరద ప్రభావిత ప్రాంతాలలో పర్యటించినప్పుడు కుటుంబానికి రూ.10 వేల ఆర్థిక సహాయం అందిస్తామని ప్రకటించారని, అయితే జరిగిన నష్టాన్ని చూసి మానవతా ధృక్పథంతో రూ.16,500 కి పెంచినట్లు వెల్లడించారు. ఈ సహాయాన్ని ఈరోజు నుంచే బాధితులకు అందే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. రాష్ట్ర వ్యాప్తంగా వ్యవసాయ శాఖ ప్రాథమిక అంచనాల ప్రకారం లక్షలాది ఎకరాల పంట నష్టం వాటిల్లినట్లు అధికారులు మంత్రిగారికి తెలిపారు. వరద ముప్పుకు గురైన ప్రతి ఎకరానికి రూ.పదివేల ఆర్థిక సహాయం అందిస్తున్నట్లు తెలిపారు. దాదాపు తెలంగాణ వ్యాప్తంగా 358 గ్రామాలు వరద ముప్పుకు గురి కాగా, దాదాపు 2 లక్షల మంది ప్రభావితం అయినట్లు తెలిపారు. వరద ప్రభావిత ప్రాంతాల ప్రజల కోసం 158 పునరావాస కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ముందస్తు చర్యల వల్ల 2,454 మందిని రక్షించామని తెలిపారు. 13,494 మందిని సురక్షిత ప్రాంతాలకు తరలించామని తెలిపారు. భారీ వర్షాలు, వరదలతో ఆర్/బి, పంచాయితీరాజ్ విభాగాలకు సంబంధించి వేలాది కిలోమీటర్ల రహదారులు దెబ్బ తిన్నాయని, గ్రామీణ మారుమూల ప్రాంతాలలో ఇప్పటికే తాత్కాలిక మరమత్తులు చేపట్టి కొన్ని రోడ్లను పునరుద్ధరించామని శాశ్వత ప్రతిపాదికన మరమత్తులు చేపట్టడానికి అవసరమైన కార్యాచరణ ప్రణాళికలను రెండు మూడు రోజుల్లో తయారు చేయాలని జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. అలాగే మేజర్, మీడియం ఇరిగేషన్ ప్రాజెక్టులకు సంబంధించిన మరమత్తులను శాశ్వత ప్రతిపాదికన చేపట్టాలని సూచించారు. తాత్కాలిక మరమత్తులతో ఆశించిన ప్రయోజనం ఉండకపోవచ్చని మంత్రి అభిప్రాయపడ్డారు. అంగన్వాడీ, ప్రభుత్వ ఆసుపత్రులు, పాటశాలలు, ప్రాథమిక హెల్త్ సెంటర్లు పూర్తిగా, పాక్షికంగా దెబ్బతిన్న వివరాలను 24 గంటల్లో సచివాలయంలోని ఆయా విభాగాలకు పంపించాలని కలెక్టర్లను ఆదేశించారు. ÷ూరీ వర్షాలు, వరదలకు చాలా ఇండ్లల్లోకి నీరు చేరి ఇంటి యజమాని భూ పత్రాలు, ఆస్తి పత్రాలు, కుటుంబ సభ్యుల ఆధార్ కార్డులు, రేషన్ కార్డులతో పాటు విలువైన పత్రాలు తడిచి పోయాయి, కొట్టుకుపోయాయి. ఈ బాధితులందరూ స్థానికంగా ఉన్న పోలీసు స్టేషన్లలో ఏర్పాటు చేసిన ప్రత్యేక కౌంటర్లలో దరఖాస్తు చేసుకుంటే పరిశీలించి ఆ డూప్లికేట్ పత్రాలను అందిస్తారని ఈ విషయంలో బాధితులు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. తడిసిన ధాన్యాన్ని పౌర సరఫరాల శాఖ ద్వారా ప్రతి గింజను కనీస మద్ధతు ధరకు కొనుగోలు చేయాలని కలెక్టర్లను ఆదేశించారు. వ్యర్థాలను ప్రభుత్వ భూముల్లో పోయడం వల్లనే సూర్యపేట, పాలేరుకు భారీగా నష్టం జరిగింది. ఆ వ్యర్థాలతో వరద నీరు పోవడానికి వీలు లేకుండా పోయింది. జరిగిన నష్టాన్ని ఆ ఏజెన్సీల నుంచే వసూలు చేయాలని మైనింగ్ అధికారులను ఆదేశించారు. రెండు ఏజెన్సీలు 18 లక్షల క్యూబిక్ మీటర్ల వ్యర్థాలను పోశారని అధికారులు వివరించారు.

# ఫిరాయింపులపై హరీష్ మాటలు హాస్యాస్పదం

**గతంలో జరిగిన వాటికి ఏం సమాధానం చెబుతారు**
**విప్ అడ్లూరి లక్ష్మణ్ ఘాటు విమర్శలు**

**హైదరాబాద్,సెప్టెంబర్9(పీపుల్స్ మోటివేషన్):**

పార్టీ ఫిరాయింపులపై మాజీ మంత్రి హరీశ్‌రావు సుద్దపూస కబుర్లు చెబుతున్నారని ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ఆరోపణలు చేశారు. తెలంగాణలో పదేళ్ల పాటు ప్రజాస్వామ్యాన్ని చెరపట్టి ఇప్పుడు బీఆర్ఎస్ నాయకులు నీతులు బోధిస్తున్నారని విమర్శించారు. రాజ్యాంగాన్ని అపహాస్యం చేసిన మామా అల్లుళ్లు ఇప్పుడు వేమన శతకాలు వ్లలెవేస్తున్నారని అడ్లూరి లక్ష్మణ్ ఆరోపించారు. ప్రతిపక్ష ఎమ్మెల్యేలను సంతలో పశువుల్లా బేరసారాలు చేసిన హరీశ్‌రావుకు ఇప్పుడు రాజ్యాంగం గుర్తుకు వచ్చిందా అని ప్రశ్నించారు. విపక్ష శాసనసభ్యుల ఇళ్లకు వెళ్లి ప్రలోభాలు పెట్టి, బెదిరించి చేర్చుకున్న రోజులను హరీశ్‌రావు మర్చిపోయినట్లున్నారని మండిపడ్డారు. రాజ్ భవన్‌లో ప్రతిపక్ష ఎమ్మెల్యేలతో మంత్రులుగా ప్రమాణ స్వీకారం చేయించినప్పుడు రాజ్యాంగ స్ఫూర్తి ఎటు పోయిందని హరీశ్‌రావును ప్రశ్నించారు. 'అప్రజాస్వామ్యం అంటు ఇప్పుడు గగ్గోలు పెడుతున్న హరీశ్‌రావు... మీ మామ ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తోంటే ఏం చేశావని అడ్లూరి లక్ష్మణ్ ప్రశ్నించారు. తెలంగాణలో ప్రతిపక్ష పార్టీల గొంతులు పిసుకుతుంటే చప్పట్లు కొట్టింది నువ్వు కాదా...? ప్రజాసంఘాలను కేసీఆర్ ఖతం చేస్తుంటే పక్కనుంచి నువ్వు చేసిన భజన ఎవరికి తెలియదనుకుంటున్నవా..? అక్రమ కేసులు పెట్టి వేధిస్తుంటే వెకిలి నవ్వులు నవ్వింది నువ్వు కాదా హరీష్ రావు....? సిగ్గు , లజ్జా లేకుండా పార్టీ ఫిరాయింపుల గురించి, కోర్టు తీర్పుల గురించి మాట్లాడుతావా... నీకు ఆత్మసాక్షి ఉందా..? వంద ఎలుకలు తిన్న పిల్లి తీర్థయాత్రలకు పోయినట్లు హరీశ్‌రావు, బీఆర్ఎస్ నేతల తీరు ఉందని అడ్లూరి లక్ష్మణ్ మండిపడ్డారు. ఉప ఎన్నికలు వస్తాయని హరీశ్‌రావు ఆనందపడుతున్నారు. అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల్లో ప్రజలు బుద్ధి చెప్పినా నీకు, నీ మామకు సిగ్గు రాలేదా..? మళ్లీ నీకు ఉప ఎన్నికలు కావాలా....? తెలంగాణ ప్రజలు మరోసారి కర్రు కాల్చి వాత పెడతరు జాగ్రత్త. రాష్ట్రంలో ఏ ఎన్నికలు వచ్చినా కాంగ్రెస్‌కే జనం జేజేలు కొడతారు. పార్టీ ఫిరాయింపులపైన తెలంగాణ హైకోర్టు తీర్పును గౌరవిస్తాం. మా స్పీకర్ ఖచ్చితంగా నిర్ణయం తీసుకుంటారని మాజీ మంత్రి హరీశ్‌రావుకు అడ్లూరి లక్ష్మణ్ వార్నింగ్ ఇచ్చారు.

# మద్యం మత్తులో మున్నేరులో దూకిన యువకులు

**ఒకరు గల్లంతు..ఒకరు ఒడ్డుకు చేరిక**

**విజయవాడ,సెప్టెంబర్9(పీపుల్ స మోటివేషన్):**

ఎన్టీఆర్ జిల్లా నందిగామలో మద్యం మత్తులో ఇద్దరు యువకులు మున్నేరు వరదలో దూకారు. వీరిలో ఒకరు క్షేమంగా ఒడ్డుకు చేరగా.. మరొకరు వరదలో గల్లంతయ్యారు. నందిగామకు చెందిన మాదుగుల చంటి, మరొకరు మద్యం తాగి.. పందెం వేసుకున్నారు. పందెంలో భాగంగా మున్నేరు వంతెన వద్ద ఉధృతంగా ప్రవహిస్తున్న వరదలో దూకారు. ఈ ఘటనలో చంటి గల్లంతయ్యాడు. విషయం తెలుసుకున్న పోలీసులు ఘటనాస్థలికి చేరుకున్నారు. బోటును రప్పించి గాలింపు చర్యలు చేపట్టారు.

తెలుగు దినపత్రిక
పీపుల్స్ మోటివేషన్
People's Motivation
మంగళవారం | సెప్టెంబర్ | 10 | 2024



# కలచట్లలో వినాయకునికి భారీ ఊరేగింపు





**ప్యాపిలి, సెప్టెంబర్ 9 (పీపుల్స్ మోటివేషన్):-**

ప్యాపిలి మండలం కలచట్ల గ్రామం నందు గత మూడు రోజుల క్రితం కొలువైన గణనాథులను పలుచోట్ల నెలకొల్పిన వినాయక విగ్రహాలను సమీపంలో బీసీ కాలనీ నందు మరియు అంకాలమ్మ గుడి దగ్గర, సుంకులమ్మ గుడి దగ్గర కాలనీ వాసులు అందరూ కలిసి వినాయకుడిని నిర్మించడం కాలనీ లో ఉన్నటువంటి మహిళలు, పిల్లలు పెద్దఎత్తున పాల్గొనడం జరిగింది. మొదటగా గణేశుని లడ్డు వేలం పాటలు నిర్వహించడం ఈ వేలం పాటలో స్వామివారి లడ్డును మంగలి నారాయణ 16300/- రూపాయలుకు దక్కించు కోవడం జరిగింది. ఆ తర్వాత స్వామి వారి ఊరేగింపు వీధుల్లో కోలాహలాల నడుమ నృత్యాల తో రంగులు చల్లుకుంటూ ఉట్టికొట్టుతూ పాటపాడుతూ, ప్రధాన రహదారి గుండా ఘనంగా ఊరేగింపు నిర్వహించి నిమజ్జన కార్యక్రమాలు చేశారు. యువత, అమ్మాయిలు కేరింతలు కొడుతూ నిమజ్జనంలో పాల్గొన్నారు. ఒకరిపై ఒకరు రంగులు చల్లుకోంటూ ఆనందంతో నృత్యాలు చేశారు. తదితర ప్రాంతాల్లో నెలకొల్పిన వినాయక విగ్రహాలను నిమజ్జనానికి తీసుకెళ్లారు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్యాపిలి సర్కిల్ ఇన్స్పెక్టర్ వెంకటరామిరెడ్డి గట్టి బందోబస్తు నిర్వహించారు. ఈ కార్యక్ర మంలో రూకలా నాగరాజు యాదవ్, యండా రాజేందర్ యాదవ్,తలారి పెద్ద రామాంజనేయులు, చిన్న రామాంజనేయులు, బాల వెంకటరంగయ్య, కాటినేని నాగరాజు, పగడాల విశ్వనాథ్ యాదవ్,గుడిసె రామాంజి, గ్రామ మహిళలు తదితరులు పాల్గొనడం జరిగినది.

## డ్రైనేజీపై అక్రమంగా బడ్డి కొట్టు నిర్మాణం

**వాకతిప్ప పంచాయతీ శెట్టిబలిజిపేట వద్ద తొలగించాలని ప్రజలు వినతి**



**యు కొత్తపల్లి మండలం, సెప్టెంబర్ 9 (పీపుల్స్ మోటివేషన్):-**

వాకతిప్ప గ్రామపంచాయతీ శెట్టిబలిజ పేట వద్ద డ్రైనేజీ పై అక్రమంగా బడ్డీ కొట్టు నిర్మించారు. వాటిని తొలగించాలని ఈ మధ్యకాలంలో కొంతమంది ప్రజలు పంచాయితీ సెక్రటరీకి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. వాటిపై త్వరలోనే నిర్ణయం తీసుకుంటామని సెక్రటరీ తెలిపినట్టు గ్రామ వాసులు తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ ఈ అక్రమ కట్టడం వల్ల డ్రైనేజీ నుంచి నీరు వెళ్లక ఇబ్బంది పడుతున్నామని. వాటి ద్వారా రోగాలు వచ్చే అవకాశం ఉందని వారు వాపోయారు. ఈ బడ్డీ కొట్టును తొలగించాలని లేనిచో పై అధికారుల దృష్టికి తీసుకుని వెళ్తామని వారు తెలిపారు.

## సర్వసభ్య సమావేశంలో టి.ఎన్.టి.యూ.సి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అశోక్

**మెడికల్ అండ్ హెల్త్ ఎంప్లాయిస్ కు టిడిపి ప్రభుత్వం భరోసా**

**పత్తికొండ, సెప్టెంబర్ 9 (పీపుల్స్ మోటివేషన్):-**



మెడికల్ అండ్ హెల్త్ ఎంప్లాయిస్ యూనియన్ సమస్యల పై ఈరోజు సర్వసభ్య సమావేశం నిర్వహించబడినది ఈ సమావేశంలోని భాగంగా కర్నూల్ మెడికల్ ఎంప్లాయిస్ నంద్యాల హెల్త్ ఎంప్లాయిస్ హాజరు కావడం జరిగింది అదేవిధంగా ఈ సర్వసభ్య సమావేశానికి ముఖ్యఅతిథిగా టి ఎన్ టి యూ సి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యం అశోక్ కుమార్ హాజరు కావడం జరిగింది ఈ సమావేశంలో మాట్లాడుతూ మెడికల్ హెల్త్ ఎంప్లాయిస్ సమస్యలను అడిగి తెలుసుకున్నారు అదేవిధంగా టిడిపి ప్రభుత్వం మెడికల్స్ అండ్ హెల్త్ ఎంప్లాయిస్ సమస్యల పైన కట్టుబడి ఉందని టి ఎన్ టి యూ సి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యం అశోక్ కుమార్ తెలియజేశారు మెడికల్ అండ్ హెల్త్ యూనియన్ కోసం వారి సమస్యల కోసం ఎంతవరకైనా పనిచేస్తుందని తెలియజేశారు వారి యొక్క సమస్యలను తీర్చడానికి మన టిడిపి ప్రభుత్వం ముందంజగా ఉంటుందని తెలియజేశారు. ఎటువంటి సహాయ సహకారాలు అయినా అందించడానికి ముందుంటుందని తెలియజేశారు.




## అకాల వర్షాలు వలన సంభవించిన నష్టానివారణకు చర్యలు తీసుకోవాలి

**జాతీయ విపత్తుగా ప్రకటించి,యుద్ధప్రాతిపదికన సహాయక చర్యలు చేపట్టాలి రాష్ట్రంలో తక్షణమే పంట భీమా పథకాన్ని అమలులోకి తీసుకురావాలిఅఖిలభారతరైతు మహాసభ సంఘం జిల్లా నాయకులు సభ్యులు బోయ మునిస్వామి డిమాండ్**



**ఆలూరు, సెప్టెంబర్ 9 (పీపుల్స్ మోటివేషన్):-**

రాష్ట్రంలో ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలు వలన, సంభవించిన నష్టం నివారణకు జాతీయ విపత్తుగా ప్రకటించి ,యుద్ధ ప్రాతిపదికన సహాయక చర్యలు తీసుకోవాలని అలాగే జిల్లా అధికారులు మండలాధికారులు రైతుల యొక్క పంట పొలాలను పరిశీలించి ఏఏ పంటలు ఎంత మేరకు నష్టపోయారు ఎంత పంట పాడైపోయింది సర్వే చేసి నివేదికలు తయారు చేసి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు పంపాలని వారు కోరారు ఈ సందర్భంగా అఖిల భారత రైతు మహాసభ సంఘం ఆధ్వర్యం లో ఆలూరు మండలం తుమ్మల బీడు గ్రామంలో రైతులు వేసినటువంటి పత్తి పంటను పరిశీలించడం జరిగింది అధిక వర్షాల వల్ల పత్తి పంట కాయలు నల్లగా నాలుగు ఎకరాలు అయిపోయినాయి అంతా కుళ్ళిపోయి పాడైపోయిందని అలాగే అన్ని రకాల పంటలు కూడా దిగుబడి లేక ఎదుగుదల లేక కుళ్ళిపోయి పాడైపోయి కొట్టుకుపోవడం నష్టపోవడం జరిగిందని రైతులు ఎకరాకి 30 నుంచి 40 వేల రూపాయల చొప్పున పెట్టుబడి పెట్టి పంట చేతికి రాక అతివృష్టి వలన పంట నష్టపోవడం జరిగిందని పచ్చి కరువు ఏర్పడిందని ఈ రైతుల్ని ఆదుకోవాలని దేశానికి ఆరధాన్యాలు పండించి అన్నం పెట్టేటువంటి రైతు ఘోరమైనటువంటి కష్టాలు నష్టాలు, బాధలు అనుభవిస్తున్నాడని ప్రకృతి వైపరీత్యాల వల్ల పంట కూడా పూర్తిగా నాశనం అయ్యిందని పాలకవర్గాలు స్పందించి ఎకరాకు 30 వేల రూపాయల చొప్పున నష్టపరిహారం ఇచ్చి రైతుల ఆదుకోవాలని చెప్పేసి అఖిల భారత రైతు మహాసభ సంఘం తరపున బోయ మునిస్వామి డిమాండ్ చేశారు వర్షాలు వలన రాష్ట్రంలో వ్యవసాయ రంగం కుదేలైందని ,తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం పంట నష్ట బీమా పథకాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఆలూరు మండలం తుమ్ముల బీడు గ్రామం పంటలను పరిశీలించారు ఈఈకార్యక్రమంలో అఖిలభారతరైతు మహాసభ నాయకులు ఆలూరు నాగరాజు రంగన్న ఉచ్చప్ప వీరాంజనేయులు పాల్గొన్నారు.

# 10న దిశా కమిటీ సమావేశం

**నంద్యాల, సెప్టెంబర్ 9 (పీపుల్స్ మోటివేషన్):-**

ఈనెల 10వ తేదీ మంగళవారం దిశ కమిటీ (కేంద్ర ప్రభుత్వ పథకాలు, నిధులు, అభివృద్ధిపై సమీక్ష) సమావేశం నిర్వహించబడునని జిల్లా కలెక్టర్, కన్వీనర్ జి. రాజకుమారి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. నంద్యాల జిల్లా కలెక్టరేట్ లోని సెంటినరీ హాల్లో మంగళవారం ఉదయం 10 గంటలకు పార్లమెంట్ సభ్యులు, లోక్ సభ టీడీపీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్, దిశ కమిటీ చైర్ పర్సన్ డాక్టర్ బైరెడ్డి శబరి అధ్యక్షతన నిర్వహించే దిశా కమిటీ జిల్లా సమావేశంలో జిల్లా మంత్రులు, జిల్లా పరిషత్ చైర్పర్సన్, శాసనమండలి సభ్యులు, శాసనసభ్యులు, ఇతర ప్రజాప్రతినిధులు పాల్గొంటారని కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## వరద బాధితుల కొరకుడోన్ ప్రజల విరాళం






**డోన్, సెప్టెంబర్ 9 (పీపుల్స్ మోటివేషన్):-**

స్ఫూర్తి సేవా సమితి. డోన్ టౌన్ నంద్యాల జిల్లావిజయవాడ వరద బాధితుల కోసం తమవంతు సామాజిక బాధ్యతగా నంద్యాల జిల్లా డోన్ పట్టణానికి చెందిన స్ఫూర్తి సేవా సమితి సభ్యులు సంస్థ ఆధ్వర్యంలో డోన్ పట్టణ, డోన్ గ్రామీణ, సోషల్ మీడియా దాతల సహకారంతో బియ్యం, పదిరకాల నిత్యావసరాలతో కూడిన మూడు వందల కిట్లతో నేరుగా వరద బాధితులకు అందించేందుకు డోన్ నుంచి ప్రత్యేక వాహనంలో విజయవాడకి ప్రత్యేక వాహనంలో బయలుదేరి వెళ్లారు. ఈ వాహనాన్ని డోన్ ఎమ్మార్వో నాగమణి, డోన్ డీయస్పి శ్రీనివాసులు, డోన్ టౌన్ సీఐ ఇంతియాజ్ బాషా లు జెండా ఊపి ప్రారంభించారు. అనంతరం విజయవాడ వరద బాధితుల కోసం డోన్ డీయస్పి పది వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని స్ఫూర్తి సేవా సమితి వారికి అందించి మానవత్వాన్ని చాటుకున్నారు. విజయవాడ వరద బాధితుల కోసం బియ్యం, వస్తు, ఆర్థిక రూపంలో సాయం అందించిన ప్రతి ఒక్కరికి స్ఫూర్తి సభ్యులు కృతజ్ఞతాభివందనాలు తెలిపారు.

## డెవిల్స్ యూత్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం

**వేలాదిగా తరలివచ్చిన భక్తులు**





**పత్తికొండ, సెప్టెంబర్ 9 (పీపుల్స్ మోటివేషన్):-**

పత్తికొండలో వినాయక చవితి ఉత్సవాలు సంబరాలు అంబరాన్ని అంటుతున్నాయి. వీధి వీధినా కొలువుతీరిన బొజ్జ గణపయ్య దగ్గర చిన్నారుల చిందులేస్తూ కేరింతలు కొడుతున్నారు. కర్నూలు జిల్లా నియోజకవర్గ కేంద్రమైన పత్తికొండలో స్థానిక కళ్ళుపెంట వీధిలో నిర్వాహకులు శివ కేశవు రామకృష్ణ మధు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన డెవిల్స్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో అన్నదానానికి భక్తులు వేలాదిగా తరలి రావడం విశేషం అనంతరం నిర్వాహకులు శివ కేశవు రామకృష్ణ మాట్లాడుతూ తమ యూత్ ఆధ్వర్యంలో 18 సంవత్సరాల నుంచి వినాయకుడిని ఏర్పాటు చేస్తున్నారని ప్రతి సంవత్సరం తెలిసిన వారి దగ్గర చందా వసూలు చేసి ఇలా అన్నదాన కార్యక్రమం చేపట్టడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. తాను చేతనేనంతవరకు సంపాదించుకున్న ఆదాయంలో కొద్ది వరకు దేవునికి ఉపయోగించడం చాలా ఆనందంగా ఉందని అన్నారు రాబోయే రోజుల్లో డెవిల్స్ యూత్ ని మరింత పటిష్టంగా ఏర్పాటు చేయబోతున్నాం అన్నారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

తెలుగు దినపత్రిక
పీపుల్స్ మోటివేషన్
People's Motivation

# ప్రధాన రహదారుల్లో సంచరించే ఆవుల ను సంరక్షణ కేంద్రాలకు తరలించాలి

**దేవాలయాలకు చెందిన ఆవులకు రక్షణ చర్యలు చేపట్టాలి**
**ఏఐఎస్ఎఫ్ - ఏఐవైఎఫ్ డిమాండ్**

**దేవనకొండ, సెప్టెంబర్ 9 (పీపుల్స్ మోటివేషన్):-**

మండల కేంద్రమైన దేవనకొండ నందు ప్రధాన రహదారుల పై సంచారిస్తూ ఉన్న కొన్ని దేవాలయాలకు చెందిన ఆవులను సంరక్షణ కేంద్రాలకు తరలించాలని ఏఐవైఎఫ్ మండల అధ్యక్షులు రవికుమార్, ఏఐఎస్ఎఫ్ మండల ప్రధాన కార్యదర్శి భాస్కర్ లు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా సోమవారం తాసిల్దార్ కార్యాలయంలో స్పందన కార్యక్రమంలో వినతి పత్రాన్ని అందించారు. అనంతరం వారు మాట్లాడుతూ... మండల కేంద్రంలో వివిధ దేవాలయాలకు చెందిన ఆవులు ప్రధాన రహదారులపై సంచరించడం వలన వాహనదారులకు ప్రయాణికులకు తీవ్ర ఆటంకం కలుగుతుందన్నారు. అలాగే ప్రధాన రహదారిపై ఎక్కడబడితే అక్కడ ఆవులు నిల్చోడము వలన పాదచారులు తీవ్ర అవస్థలు ఎదుర్కొంటున్నారని వారన్నారు. అంతేకాక దేవనకొండ మేజర్ గ్రామపంచాయతీ నందు "సిసి రోడ్లు, డ్రైనేజీ కాలువలు" ఏర్పాటు చేయాలన్నారు. గ్రామంలో చెత్తాచెదారం వేయుటకు డంపింగ్ యార్డు ఏర్పాటు చేసి మేజర్ గ్రామపంచాయతీలో సేకరించిన "చెత్తాచెదారంను డంపింగ్ యార్డ్ నందు" వేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. సంత మార్కెట్ కు "ప్రహరీ గోడ నిర్మించి మార్కెట్ నందు షెడ్డులు ఏర్పాటు" చేసి ప్రజల అవసరాలు తీర్చాలన్నారు. గ్రామంలోని వివిధ దేవాలయాలకు సంబంధించినటువంటి ఆవులు ప్రధాన రహదారులపై సంచరించడం వలన అవులకు మరియు వాహనదారులు, ప్రయాణికులకు ఇబ్బందులు ఎదురవుతున్నాయి, కావున "ఆవుల సంరక్షణ కోసం" చర్యలు తీసుకోవాలన్నారు. అలాగే గ్రామంలోని యువకులకు క్రీడా నైపుణ్యం పెంచేందుకై, వయోవృద్ధులు వాకింగ్ మరియు వ్యాయామం చేసుకునేందుకు "క్రీడా స్థలము" ఏర్పాటు చేయాలన్నారు. పైన తెలిపిన సమస్యల పరిష్కారానికి తమరు తగు చర్యలు తీసుకోగలరని లేని పక్షంలో ఉద్యమాలు చేస్తామని వారు డిమాండ్ చేశారు.



## జన్మ నాది బ్రతుకంతా దేశానిది

**తెలంగాణ ప్రత్యేక దేశం కావాలని కాంక్షించిన కాళోజి**
**నా గొడవ రచనతో జీవితాన్ని సమాజానికి పంచిన కాళోజీ మహనీయుడు**
**వేముల సాంబయ్య గౌడ్**




**పీపుల్స్ మోటివేషన్, నర్సంపేట:-**

జన్మ నాది బ్రతుకంతా దేశానికి అని చెప్పి చాటిచెప్పిన మహాకవి డాక్టర్ కాళోజి నారాయణరావు అని నర్సంపేట మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ ఫ్లోర్ లీడర్ వేముల సాంబయ్య గౌడ్ అన్నారు. నర్సంపేట మున్సిపాలిటీ కార్యాలయంలో కాలోజి నారాయణరావు జయంతి వేడుకలు ఇంచార్జ్ కమిషనర్ ఈ.జోనః ఆధ్వర్యంలో నిర్వహించగా కార్యక్రమంలో నర్సంపేట మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ ఫ్లోర్ లీడర్ వేముల సాంబయ్య గౌడ్ పాల్గొని మాట్లాడుతూ కాలోజీ నారాయణరావు నిరంతరం పేద ప్రజల పక్షాన గలమెత్తి అణి జీవితం గురైన తెలంగాణ ప్రజల ఆకాంక్ష నెరవేరాలని తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం కాంక్ష కోసం పాటుపడ్డాడని తెలంగాణ ప్రత్యేక దేశం కావాలని 50 సంవత్సరాల క్రితమే కోరుకున్న మహనీయుడని నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా గలమెత్తి కలం కదిపిన మహాకవి డాక్టర్ కాలోజి నారాయణరావుని కొనియాడారు వారి జన్మదిన సందర్భంగా చిత్రపటానికి పూలమాలవేసి శ్రద్ధాంజలి ఘటించారు ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ ఏఈ రాజేష్ కుమార్ ,శానిటరీ ఇన్స్పెక్టర్ నాగరాజు, ఆర్ ఐ జూలూరు కావ్య, అకౌంటెంట్ రజిని, సీనియర్ అసిస్టెంట్ కొట్టే భారతి, మేనేజర్ ఎర్రం రమేష్, బిల్ కలెక్టర్లు ఇలాసరపు నరేందర్, చంద్రమోహన్ ,ద్యాగల సురేష్ మాదాసి ప్రవీణ్, రమేష్,అధికారులు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## గణనాదుడికి ఘనంగా మూడవ రోజు పూజలు



**పీపుల్స్ మోటివేషన్, నర్సంపేట:-**

మున్సిపాలిటీ పరిధిలో పదో వార్డులోని పోచమ్మ ఆలయంలో విఘ్నేశ్వరుని కి మూడవరోజు అత్యంత వైభవంగా మారేదు బిల్వ దాళాలతో పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్థానిక కౌన్సిలర్ నాగిశెట్టి పద్మ ప్రసాద్, పోచమ్మ యూత్ గణేష్ ఉత్సవ కమిటీ వారి ఆధ్వర్యంలో వేద పండితులు నిశాంత్ శర్మ అర్చకుని సమక్షంలో అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తల్లాపెల్లి కళ్యాని సతీష్, నాగిశెట్టి ప్రణీత ప్రవీణ్, రావిల్ల ప్రభాకర్ పద్మజ, ఎదురబోయిన మౌనిక నవీన్, కంప సునీత సమ్మయ్య, తదితరులు పాల్గొన్నారు.

## వర్షాలకు నేలకులీన ఇల్లు తప్పిన ప్రాణ నష్టం....


**పీపుల్స్ మోటివేషన్, నెక్కొండ:-**



గత పది రోజులుగా విపరీతంగా కూర్చున్న వర్షాలతో గోడలు నాని ఇల్లు కూలిన సంఘటన వరంగల్ జిల్లా నెక్కొండ మండలం పనికరలో చోటుచేసుకుంది. గ్రామానికి చెందిన వరంగంటి కమలమ్మ వితంతు వృద్ధురాలు, ఇల్లు గోడలు నానడంతో పరిస్థితి ముందుగానే పసిగట్టి వేరే వాళ్ల ఇంట్లోకి వెళ్లిపోయి అక్కడే తల దాచుకూంటుంది. సోమవారం ఉదయం తెల్లవారుజామున గోడలు వర్షాలతో తడవడంతో ఇల్లు తో సహా కూలిపోయింది. దీంతో ఎలాంటి ప్రాణ నష్టం జరగలేదు , కమలమ్మకు ఒక కొడుకు తాను బతుకుదేరువు కొసం హైదరాబాదులో కూలి చేస్తూ బతుకుతున్నట్టుగా సమాచారం నిరుపేద వృద్ధ వితంతు రాలీని ప్రభుత్వం ఆదుకోవాలని గ్రామస్తులు పత్రిక ముఖంగా కోరారు.

## భారీ వర్షాలలో ఇబ్బందులకు గురైన ప్రజలను ఆదుకోవాలని కాంగ్రెస్ లక్ష్యం

**శ్రీరంగాపూర్/వనపర్తి, సెప్టెంబర్ 09 (పీపుల్స్ మోటివేషన్):-**


Enhancement of Exgratia- orders issued.

GOVERNMENT OF TELANGANA
ABSTRACT

Revenue (DM)Department-Natural Calamities-Very Heavy Rains during 30th August to 2nd September 2024 -enhancement of Ex gratia Payment to the effected families and for loss of cattle's-Issued-Orders.

Revenue (DM.I) Department

G.O.Rt.No.19 — Dated:02.09.2024.

Read the following:-

1. No 33-03/2020-NDM-I of MHA on Revised of Items Norms and Assistance of SDRF and NDRF, dated:11.07.2023.
2. Review meeting of Hon'ble Chief Minister, Dated: 02.09.2024.

@@@

ORDER:

In the references 2nd read above, the Hon'ble Chief Minister reviewed monsoon and Flood situation in the state due to the heavy rains during 30th August to 2nd September 2024 and the State Government, after careful consideration, has announced enhancement of Ex gratia payment to effected as follows:

i) Human Death:Rs.5.00 Lakhs (enhanced from the existing norms of Rs.4.00Lakh as per ref 1st ) to families of deceased persons;
ii) Cattle Death(Mitch Animals ): Rs.50000/- (enhanced from the existing norms of Rs.37500/- as per ref 1st cited,)
iii) Sheep / Goats (Small Animals):Rs.5000/-( enhanced from the existing Rs.4000 ref 1st cited above)

2. The amount over and above the SDRF norms shall be met by the State Government.
3. The concerned Collectors and Districts Magistrates shall take in necessary action in matter.
4 This order issues with the concurrence of the Finance(EBS.VII)Dept., vide their U.O. Note .No.2705063-A/186/A1/EBS-VII/2024, dt:29.08.2024 .

(BY ORDER IN THE NAME OF THE GOVERNOR OF TELANGANA)

ARVIND KUMAR
SPECIAL CHIEF SECRETARY TO GOVERNMENT

To
All District Collectors and District Magistrates in the State
Copy to.
The Pay & Accounts Officer, Hyderabad.
The Director of Treasuries & Accounts, Telangana, Hyderabad
The Accountant General, Telangana, Hyderabad
The Director of State Audit, Telangana, Hyderabad
The P.S to Secretary to Hon'ble Chief Minister.
The P.S to Chief Secretary to Government.
The Finance (EBS.VII) Department.
The Revenue (DM-Accounts) Department, Revenue (Disaster Management) Department, Telangana Secretariat.
The P.S to Special Chief Secretary to Government, Revenue (Disaster Management) Department, Telangana Secretariat.
The P.A to Joint Secretary to Government, Revenue (Disaster Management) Department, Telangana Secretariat.
SC/SF.

// FORWARDED :: BY ORDER//
SECTION OFFICER

కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ప్రజలకు విపత్కర సమయంలో ప్రజలను ఆదుకునే ఆలోచనతో గత పది సంవత్సరాల కాలంలో ఏ రోజు ఇల్లు కూలిపోయిన రైతాంగానికి ఇబ్బంది జరిగిన పశువులు గొర్రెలు చనిపోయిన ఎలాంటి పరిహారం ఇచ్చేటటువంటి పరిస్థితుల్లో నాటి టిఆర్ఎస్ ప్రభుత్వం బిజెపి ప్రభుత్వం లేకుంటే ఇది ప్రజా ప్రభుత్వం రైతు ప్రభుత్వం అని చెప్పడానికి కాంగ్రెస్ పార్టీ జిల్లా పార్టీ అధ్యక్షునిగా ఎక్కడ కూడా ప్రజలు నిరాశ చెందవద్దని ఇబ్బందులు కలిగితే వెంబడే తమరికి అందుబాటులో ఉన్న తాసిల్దార్ కి వ్యవసాయ అధికారి కి పశు వైద్య అధికారికి సమాచారం ఇస్తే ప్రజలను ఆదుకునే విధంగా గో నెంబర్ 29 ప్రజలకు సహాయం చేయడానికి తీసుకురావడం జరిగింది కనుక ప్రజలారా గమనించండి అని సందర్భంగా నేర్పిస్తూ ఎక్కడ విపత్తు జరిగినా వనపర్తి జిల్లా పరిధిలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు కార్యకర్తలు నాయకులు కూడా మీకు సహకరిస్తామని వనపర్తి జిల్లా అధ్యక్షుడు శ్రీరంగాపూర్ ఎక్స్ జెడ్పిటిసి ఎం. రాజేంద్రప్రసాద్ యాదవ్ హామీ ఇవ్వడం జరిగింది.

## అక్రమ నిర్మాణాలకు అనుమతులపై కేసులు

**అధికారుల ముందస్తు బెయిల్ ప్రయత్నాలు**

**హైదరాబాద్,సెప్టెంబర్9(పీపుల్స్ మోటివేషన్):**

అక్రమ నిర్మాణాల అనుమతులకు సంబంధించి పలువురు ప్రభుత్వ అధికారులపై సైబరాబాద్ ఆర్థిక నేరాల విభాగానికి హైడ్రా కమిషనర్ రంగనాథ్ ఇటీవల ఫిర్యాదు చేశారు. అక్రమ నిర్మాణాల కూల్చివేత సందర్భంగా ఈ అక్రమ అనుమతుల వ్యవహారం వెలుగులోకి వచ్చింది. హైడ్రా ఫిర్యాదు మేరకు అధికారులపై సైబరాబాద్ ఆర్థిక విభాగం పోలీసులు కేసులు నమోదు చేశారు. చందానగర్, బాచుపల్లిలోని ప్రభుత్వ ఉద్యోగులపై ఈమేరకు చర్యలు తీసుకున్నారు. మరోవైపు కేసుల నమోదుతో ప్రభుత్వ అధికారులు తాజాగా ముందస్తు బెయిల్ పిటిషన్ దాఖలు చేశారు. బాచుపల్లి ఎమ్మార్వో పూల్ సింగ్, లాండ్ అండ్ రికార్డ్ సర్వే అసిస్టెంట్ డైరెక్టర్ శ్రీనివాసులు, హెచ్ఎండీఏ అసిస్టెంట్ ఎ÷-లానింగ్ ఆఫీసర్ సుధీర్ కుమార్ ముందస్తు బెయిల్‌కు పిటిషన్ దాఖలు చేసుకున్నారు. ఈక్రమంలో ప్రభుత్వ అధికారులకు బెయిల్ ఇవ్వొద్దంటూ కోర్టును ఆర్థిక విభాగం పోలీసులు కోరారు.

## ట్యాపింగ్ భుజంగరావుపై మరో కేసు

**హైదరాబాద్,సెప్టెంబర్9(పీపుల్స్ మోటివేషన్):**

రాష్ట్రంలో సంచలనం సృష్టించిన ఫోన్ ట్యాపింగ్ కేసులో ఆరోపణలు ఎదుర్కొంటున్న మాజీ అదనపు ఎస్పీ భుజంగరావుపై మరో కేసు నమోదైంది. కూకట్‌పల్లిలోని ఓ భూమి వివాదంలో కలుగజేసుకున్నారని భుజంగరావుపై ఆరోపణలున్నాయి. కూకట్‌పల్లి ఏసీపీగా ఉన్నప్పుడు తమని బెదిరించారని ఆయనపై కొందరు సైబరాబాద్ సీపీ అవినాష్ మహంతిని కలిసి ఫిర్యాదు చేశారు. సీపీ ఆదేశాలతో ఈవోడబ్ల్యూ పోలీసులు ఆయనపై కేసు నమోదు చేశారు. దర్యాప్తు చేపడతామని చెప్పారు.

## సిద్ధార్థలో హైస్కూల్‌లో ఘనంగా కాళోజి జయంతి వేడుకలు



**పీపుల్స్ మోటివేషన్, చెన్నారావుపెట:-**


మండల కేంద్రంలోని సిద్ధార్థ హైస్కూల్లో ప్రజా కవి కాళోజీ నారాయణరావు 110 వ జయంతి వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సిద్ధార్థ విద్యాసంస్థల చైర్మన్ కంది గోపాల్ రెడ్డి కాళోజి నారాయణ రావు చిత్రానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రజా కవిగా పౌర హక్కుల ఉద్యమ నేతగా సమాజానికి నిత్యం చైతన్య పరిచిన మహొన్నతమైన వ్యక్తి కాలేజీ కొనియాడారు. ఈ కార్యక్రమంలో సిద్ధార్థ హెచ్ఎం అండెం కరుణాకర్ రెడ్డి, జక్కుల జగదీశ్వర్ మేడి రమేష్ గౌడ్ ఆలుగోజూ వీరాచారి, నవీన్, శ్రీనివాసు, విష్ణు, జున్నుతుల కవిత. రజిత, పద్మ, దివ్య ,జ్యోతి స్రవంతి, శ్రావణి. తదితరులు పాల్గొన్నారు.

## అన్నదాన వితరణ చేసిన దేవని శ్రీనివాసులు వారి కుటుంబ సభ్యులు



**శ్రీరంగాపూర్/వనపర్తి, సెప్టెంబర్ 09 (పీపుల్స్ మోటివేషన్):-**


శ్రీరంగాపూర్ మండల కేంద్రంలో నీ శ్రీ గణేష్ యువజన సంఘం వారి ఆధ్వర్యంలో ప్రతిష్టించిన గణేష్ విగ్రహం దగ్గర దేవని శ్రీనివాసులు వారి కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో అన్నదాన వితరణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో నారాయణ, రాజు, మద్దిలేటి, రామచందర్, %+%, ఎల్ల స్వామి, %+% వెంకటస్వామి, మోహన్ రాజ్, జె ,రాము ,నగేష్ ,నరేష్, చంద్రశేఖర్ ,సత్తి ,శివరాజ్, రమేష్ ,శ్రీ గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు భక్తులు పాల్గొన్నారు.



తెలుగు దినపత్రిక
పీపుల్స్ మోటివేషన్
People's Motivation



# తెలంగాణ విద్యార్థులకు హ్యాండ్లూమ్ కోర్సులు









**విద్యార్థులు ఇతర రాష్ట్రాల్లోకి వెళ్లకుండా వెసలుబాటు**
**ఇన్‌స్టిట్యూట్‌కు కొండా లక్ష్మణ్ బాపూజీ పేరు**
**నాంపల్లిలో ఐఐహెచ్‌టీని వర్చువల్‌గా ప్రారంభించిన సిఎం రేవంత్**

**హైదరాబాద్,సెప్టెంబర్9(పీపుల్స్ మోటివేషన్):**

తెలంగాణ విద్యార్థులకు హ్యాండ్లూమ్ కోర్సులు అందుబాటులోకి వచ్చాయని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించారు. సోమవారం నాంపల్లిలో ఐఐహెచ్‌టీ ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ హ్యాండ్లూమ్ టెక్నాలజీ ని వర్చువల్‌గా ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కీలక వ్యాఖ్యలు చేశారు. ఐఐహెచ్‌టీని ప్రారంభించడం సంతోషకరమని అన్నారు. తెలంగాణ విద్యార్థులు ఏపీ, ఒడిశా రాష్ట్రాలకు వెళ్లి హ్యాండ్లూమ్ కోర్సులు చదవాల్సి వస్తోందని అన్నారు. కేంద్ర మంత్రి పీయూష్ గోయల్‌తో మాట్లాడి ఐఐహెచ్‌టీకి అనుమతులు తెచుకున్నామని ఈ సందర్భంగా వెల్లడించారు. విద్యార్థుల సమయం వృథా కాకూడదని, తెలుగు యూనివర్శిటీలో ఐఐహెచ్‌టీలో ఈ ఏడాది నుంచే తరగతులు ప్రారంభిస్తామని చెప్పారు. వచ్చే ఏడాది ఐఐహెచ్‌టీని స్కిల్ యూనివర్సిటీకి తరలిస్తామని చెప్పారు. ఒక్కో విద్యార్థికి నెలకు 2500 స్టై ఫండ్ ఇస్తామని హామీ ఇచ్చారు.గతంలో సినీ తళుకు బెళుకులు కూడా చేనేతకి తెచ్చారు. కానీ నేతన్నల రాత మారలేదు. గతంలో సిరిసిల్లలో కార్మికులకు బకాయిలు పెట్టారు. ఆ మొత్తం మేము అధికారంలోకి వచ్చాక విడుదల చేశాం. బతుకమ్మ చీరలకు కట్టుకునే స్థాయిలో నాణ్యత లేవు. మంచి డిజైన్‌తో సెల్ఫ్ హెల్ప్ గ్రూప్ మహిళలకు ఒక్కొక్కరి ఏడాదికి 2 చీరలు ఇస్తాం. బతుకమ్మ చీరలు ఆగిపోయాయని ఆలోంచాల్సిన అవసరం లేదు అని రేవంత్ రెడ్డి అన్నారు. నేతన్నలకు రుణమాఫీ ఇస్తున్నామని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. రుణమాఫీకి ఇప్పుడే ఆదేశాలు ఇస్తున్నామని అన్నారు. ' మీ సమస్యల పరిష్కారానికి మీ అన్నగా ఎప్పుడు ముందు ఉంటా. కొడంగల్ నియోజక వర్గంలోని నేతన్నలతో నాకు మంచి సంబంధాలు ఉన్నాయి. నేతన్న కొండా లక్ష్మణ్ బాపూజీ వారసులు. త్యాగాలు చేస్తే ఎలా వేలాది కోట్ల ఆస్తులు సంపాదించారు. పదవిని తృణప్రాయంగా త్యాగం చేసింది కొండా లక్ష్మణ్ బాపూజీ' అని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. ఐఐహెచ్‌టీకి కొండా లక్ష్మణ్ బాపూజీ పేరును పెట్టాలని అధికారులకు ఆయన ఆదేశాలు జారీ చేశారు. కేసీఆర్‌కు కొండా లక్ష్మణ్ బాపూజీ నిలువ నీడ ఇచ్చారని సీఎం రేవంత్ తెలిపారు. నాంపల్లిలో ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ హ్యాండ్లూమ్ టెక్నాలజీని వర్చువల్‌గా ప్రారంభించారు. లలిత కళాతోరణంలో ఇందుకు సంబంధించిన ప్రారంభోత్సవం నిర్వహించారు. చేనేత అభయహస్తం లోగోను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ.. కేసీఆర్ కార్యాలయం ఏర్పాటుకు కొండా లక్ష్మణ్ బాపూజీ స్థలం ఇచ్చారన్నారు. తెలంగాణ కోసం పదవులను తృణప్రాయంగా వదులుకున్నారని చెప్పారు. కానీ కొంత మంది రాజీనామా చేసి మళ్లీ ఎన్నికలు, ఉపఎన్నికలు తెచ్చారన్నారు. ఆ ఎన్నికల్లో సెలక్షన్లు, కలెక్షన్లు చేసి త్యాగమని చెప్పుకొంటున్నారని విమర్శించారు. గజ్వేల్‌లో ఫాంహౌస్‌లు ఏర్పాటు చేసుకున్నారన్నారు. కేసీఆర్, కొండా లక్ష్మణ్ బాపూజీ త్యాగాలకు తేడా గమనించాలన్నారు. ఉప ఎన్నికల్లో సెలక్షన్లు, కలెక్షన్లతో బాగుపడిందెవరో ప్రజలకు తెలుసన్నారు. కొండా లక్ష్మణ్ బాపూజీని తెలంగాణ ఎప్పుడూ గుర్తిస్తుందని చెప్పారు. ఐఐహెచ్‌టీకి కొండా లక్ష్మణ్ బాపూజీ పేరు పెట్టుకుందామన్నారు. ఐఐహెచ్‌టీ ఏర్పాటు చేయాలని ప్రధాని, కేంద్రమంత్రులను కోరామని సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. వారు రాజకీయాలకు అతీతంగా ముందుకు వచ్చి తక్షణమే మంజూరు చేశారని చెప్పారు. నాంపల్లి తెలుగు వర్సిటీలో ఐఐహెచ్‌టీ ఏర్పాటు చేస్తున్నామన్నారు. గత ప్రభుత్వ హయాంలో చేనేతల జీవన విధానంలో మార్పులు రాలేదు. సిరిసిల్ల నేతన్నలకు బకాయిలు చెల్లించలేదు. కాంగ్రెస్ వచ్చాక వెంటనే వాటిని విడుదల చేశాం. 63 లక్షల మంది స్వయం సహాయక సంఘాల సభ్యులు ఉన్నారు. స్వయం సహాయక సంఘాల మహిళలకు ఏటా 2 చీరలు ఇవ్వాలని నిర్ణయించాం. చేనేతల రుణభారం రూ.30 కోట్లు తీర్చేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉంది. కుల, చేతి వృత్తులకు సముచిత న్యాయం చేస్తాం అని రేవంత్‌రెడ్డి తెలిపారు. నైపుణ్యం గల చేనేత కళాకారులు, నూతన ఆవిష్కర్తల కోసం ఐఐహెచ్‌టీ ప్రారంభించారు. చేనేత రంగంలో ఆవిష్కర్తల ప్రోత్సాహానికి ప్రత్యేక కోర్సులు, శిక్షణ కార్యక్రమాలను ఇక్కడ అందించనున్నారు. అధునాతన పరిశోధన అవకాశాలను ఈ సంస్థ కల్పించనుంది. ఏటా 60 మందికి టెక్స్‌టైల్ టెక్నాలజీలో డిఎ÷-లొమా కోర్సులు ఇవ్వనున్నారు. రైతన్న, నేతన్నలకు అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నామని మంత్రి తుమ్మల నాగేశ్వర రావు అన్నారు. చేనేత సమస్యలకు సాంకేతికతే ముఖ్య కారణం. చేనేత ఉత్పత్తులు ప్రపంచానికి ఎగుమతులు కావాలి. అందుకు అవసరమైన చర్యలు తీసుకుంటాం. మన పిల్లలకు మన నైపుణ్యం అందించేందుకు ఐఐహెచ్‌టీ ఏర్పాటు చేస్తాం. అతి తక్కువ సమయంలో కేవలం 10 రోజుల్లోనే ఐఐహెచ్‌టీ ఏర్పాటు చేశాం. ప్రస్తుతానికి ఐఐహెచ్‌టీ తరగతులు తెలుగు వర్సిటీలో అందిస్తున్నాం. త్వరలో ఐఐహెచ్‌టీని స్కిల్ వర్సిటీకి తరలింపు. నేతన్నల సమస్యల పరిష్కారానికి ఎప్పటికప్పుడు కృషి. చిన్న వయస్సులోనే రేవంత్ సీఎం అయ్యారు. అన్ని వర్గాలకు న్యాయం చేయాలని కృషి చేస్తున్నారని అన్నారు.

# తెలంగాణకు నిధుల కేటాయింపులో వివక్ష

**నిధుల విభజనలో కొలమానాలు మారాలి**
**16వ ఆర్థిక సంఘం ముందు హరీష్ రావు వాదనలు**

**హైదరాబాద్,సెప్టెంబర్9(పీపుల్స్ మోటివేషన్):**

అత్యధిక తలసరి ఆదాయం ఉన్న తెలంగాణకు అన్యాయం జరుగు తున్నదని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు పేర్కొన్నారు. రాష్ట్రాలకు నిధుల విభజనలో ప్రస్తుత కొలమానాలు మారాలని 16వ ఆర్థిక సంఘానికి సూచించినట్లు ఆయన తెలిపారు. కేంద్ర ఆర్థిక సంఘం చైర్మన్ బనగారియా నేతృత్వంలోని ఐదుగురు సభ్యుల బృందం సోమవారం ప్రజాభవన్‌లో పలు రాజకీయ పార్టీలు, స్థానిక సంస్థలు, వ్యాపార వాణిజ్య సంస్థల ప్రతినిధులతో విస్తృత స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి బీఆర్ఎస్ పార్టీ తరపున హరీశ్‌రావు, పల్లా రాజేశ్వర్ రెడ్డి, కేపీ వివేకానంద హాజరయ్యారు. తొలి రోజు 16వ ఆర్థిక సంఘం ముగిసిన అనంతరం హరీశ్‌రావు మీడియాతో మాట్లాడారు. 16వ ఆర్థిక సంఘానికి బీఆర్ఎస్ తరపున పలు ప్రతిపాదనలు చేసినట్లు హరీశ్‌రావు తెలిపారు. రాష్ట్రాలకు నిధుల విభజనలో ప్రస్తుత కొలమానాలు మారాలని సూచించామని అన్నారు. బాగున్న రాష్ట్రానికి తక్కువ నిధులు వచ్చేలా ప్రస్తుత విధానం ఉంది. మంచి పనితీరు కనబరుస్తున్న రాష్ట్రాలకు అన్యాయం జరుగుతోంది. అత్యధిక తలసరి ఆదాయం ఉన్న తెలంగాణకు తీవ్ర అన్యాయం జరుగుతుంది. బాగా పని చేస్తున్న రాష్ట్రాన్ని ప్రోత్సహించే విధానాలు ఉండాలి. పన్నుల వాటా కేటాయింపులో కేంద్రం పాటిస్తున్న విధానాలు సరిగా లేవు. పట్టణీకరణ పెరుగుతున్న తెలంగాణ వంటి రాష్ట్రాలకు నష్టం జరుగుతోంది. తెలంగాణలో ఎత్తిపోతల పథకాలు మాత్రమే సాధ్యమవుతాయి. ఎత్తిపోతల పథకాలకు కేంద్ర ప్రభుత్వం తప్పకుండా నిధులు ఇవ్వాలని హరీశ్‌రావు డిమాండ్ చేశారు. పన్నుల వాటా కేటాయింపులో కేంద్రం పాటిస్తున్న విధానాలు సరిగా లేవన్నారు. ఇంటింటికి నీరు కోసం కేంద్రం హర్ ఘర్ జల్ పథకాన్ని తీసుకొచ్చింది. కానీ, దాన్ని రాష్ట్రంలో మిషన్ భగీరథ రూపంలో గతంలోనే అమలు చేశాం. మిషన్ భగీరథ పథకానికి నిధులు ఇవ్వాలని నీతి ఆయోగ్ చెప్పినా నిధులు ఇవ్వలేదు. 15వ ఆర్థిక సంఘం సూచనల్లో ఒక్కదాన్ని కూడా కేంద్రం పాటించలేదు. తెలంగాణ పట్ల కేంద్ర ప్రభుత్వం వివక్షపూరితంగా వ్యవహరి స్తోందని విమర్శించారు.



# వచ్చే నెలలో హరియాణా అసెంబ్లీ ఎన్నికలు

**కాంగ్రెస్‌తో పొత్తు లేదని తేల్చిన పార్టీ చీఫ్ సుశీల్**
**ఒంటరిగానే పోటీ చేస్తామని ఆప్ ప్రకటన**

**న్యూఢిల్లీ,సెప్టెంబర్9(పీపుల్స్ మోటివేషన్):**

వచ్చే నెలలో జరుగనున్న హరియాణా అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీతో పొత్తుపై ఆమ్ ఆద్మీ పార్టీ స్పష్టత ఇచ్చింది. ఈ అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీతో పొత్తు పొట్టుకోవడం లేదని స్పష్టం చేసింది. రాష్ట్రంలో మొత్తం అసెంబ్లీ స్థానాల్లో తమ పార్టీ అభ్యర్థులను బరిలో నిలుపుతామని ఆమ్ ఆద్మీ పార్టీ ప్రకటించింది. సోమవారం మధ్యాహ్నం హరియాణా ఆమ్ ఆద్మీ పార్టీ మాజీ చీఫ్ సుశీల్ గుప్తా విలేకర్లతో మాట్లాడుతూ.. పొత్తు విషయాలను వెల్లడించారు. బలమైన కాంగ్రెస్‌తో కలిసి పొత్తు పెట్టుకోని అసెంబ్లీ ఎన్నికల్లో వెళ్లాలని తాము వేచి చూశామన్నారు. ఆ క్రమంలో తాము సహనంతో వేచి చూశామని చెప్పారు. అనంతరం తమ పార్టీ అభ్యర్థులతో జాబితాను విడుదల చేసేందుకు సిద్ధమయ్యామని వివరించారు. అయితే తాము జాతీయ స్థాయిలో ఇండియా కూటమిలో భాగస్వామిగా ఉన్నామన్న విషయం మరవరాదని ఈ సందర్భంగా సుశీల్ గుప్తా పేర్కొన్నారు. ఆ కొద్ది సేపటికే 20 మంది అభ్యర్థులతో తొలి జాబితాను ఆప్ విడుదల చేసింది. మరికొన్ని గంటల్లో మిగిలిన అభ్యర్థుల జాబితాను సైతం ప్రకటిస్తామని పార్టీ స్పష్టం చేసింది. ఎన్నికల్లో బీజేపీని గద్దె దించేందుకు కాంగ్రెస్, ఆప్ పొత్తు పెట్టుకోంటాయని ఓ ప్రచారం అయితే బలంగానే సాగింది. ఆ క్రమంలో ఇరు పార్టీలు పలు దఫాలుగా చర్చలు సైతం జరిపాయి. కానీ సీట్ల సర్దుబాటులో ఈ రెండు పార్టీలు ఏకభిప్రాయానికి రాలేకపోయాయనే ఓ చర్చ సైతం సాగుతుంది. మొత్తం 90 అసెంబ్లీ స్థానాల్లో పలు సీట్ల కోసం ఆప్ పట్టు పట్టగా.. అందుకు కాంగ్రెస్ పార్టీ ససేమిరా అందని సమాచారం. దీంతో మీకు మీరే.. మాకు మేమే అన్నట్లుగా ఈ రెండు పార్టీల వైఖరి స్పష్టమైంది. ఇక హరియాణా అసెంబ్లీ ఎన్నికల్లో అభ్యర్థుల నామినేషన్ వేసేందుకు తుది గడువు సెప్టెంబర్ 12వ తేదీ సాయింత్రంతో ముగియనుంది. అలాగే ఇటీవల సార్వత్రిక ఎన్నికలు జరిగాయి. ఈ ఎన్నికల్లో హరియాణాలో కాంగ్రెస్, ఆప్ పార్టీలు కలిసి మొత్తం 10 స్థానాల్లో పోటీ చేశాయి. 9 స్థానాల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను నిలపగా.. ఆప్ పార్టీ ఒక్క స్థానంలో అభ్యర్థిని బరిలో దింపింది. కాంగ్రెస్ పార్టీ 5 ఎంపీ స్థానాలను గెలుచుకోగా.. ఆప్ పార్టీ మాత్రం ఒక్క స్థానంలో పోటీ చేసి.. ఆ స్థానంలో సైతం ఓటమి పాలైంది. దీంతో హరియాణాలో ఆప్ పార్టీ ప్రభావం చాలా బలహీనంగా ఉందని కాంగ్రెస్ పార్టీ భావిస్తుంది. అందులో భాగంగానే ఆప్‌తో పొత్తుపై కాంగ్రెస్ వెనకడుగు వేసిందనే ఓ ప్రచారం సైతం సాగుతుంది.

# అసెంబ్లీ కమిటీల ఏర్పాటు

**పీఎసి చైర్మన్‌గా అరికపూడి గాంధీ**
**స్పీకర్ నిర్ణయంపై మండిపడ్డ హరీష్ రావు**

**హైదరాబాద్,సెప్టెంబర్9(పీపుల్స్ మోటివేషన్):**

శాసనసభకు సంబంధించి మూడు కమిటీలను స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ సోమవారం ప్రకటించారు. పబ్లిక్ అకౌంట్స్ కమిటీ పిఎసి చైర్మన్‌గా అరికెపూడి గాంధీ, ఎస్టిమేషన్ కమిటీ చైర్మన్‌గా(అంచనాల కమిటీ) పద్మావతిరెడ్డి, పబ్లిక్ అండర్ టేకింగ్ కమిటీ చైర్మన్‌గా శంకరయ్యను నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. పబ్లిక్ అండర్ టేకింగ్ కమిటీ చైర్మన్‌గా షాద్ నగర్ ఎమ్మెల్యే కే శంకరయ్యని నియమించారు. ఈ మేరకు అసెంబ్లీ కార్యదర్శి వి.నరసింహాచార్యులు ఉత్తర్వులు జారీ చేశారు. 2024-25 ఆర్థిక సంవత్సరానికిగాను తెలంగాణ శాసనసభ మొత్తంగా 3 ఆర్థిక కమిటీలను ఏర్పాటు చేసింది. అన్ని కమిటీల్లోనూ మొత్తం 12 మంది చొప్పున సభ్యులు ఉండనున్నారు. ప్రతిపక్ష పార్టీ నేతకు పీఏసీ చైర్మన్ పదవి ఇవ్వడం ఆనవాయితీగా వస్తోందని మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్ రావు పేర్కొన్నారు. ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ లో చేరిన బీఆర్ఎస్ ఎమ్మెల్యే అరికెపూడి గాంధీకి ఆ పదవి ఇవ్వడం ఏంటని ప్రశ్నించారు. అరికెపూడి గాంధీకి ఆ పదవి కట్టబెట్టడం హాస్యాస్పదమన్నారు. అయితే.. పీఏసీ పదవి కోసం బీఆర్ఎస్ నుంచి హరీశ్ రావు, వేముల ప్రశాంత్ రెడ్డి, గంగుల కమలాకర్ నామినేషన్ వేసిన విషయం తెలిసిందే. ఈ కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం అధికార పార్టీ నేతను పీఏసీ చైర్మన్‌గా నియమించిందని హరీష్ రావు మండిపడ్డారు. బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్ పార్టీలో చేరిన అరికెపూడి గాంధీకి పీఏసీ చైర్మన్ ఇవ్వడం దారుణం. పీఏసీ చైర్మన్ విషయంలో ప్రభుత్వ చర్య అప్రజాస్వామికం. నిత్యం రాజ్యాంగం చేతిలో పట్టుకునే రాహుల్ గాంధీ దీనిపై సమాధానం చెప్పాలి. కేంద్రంలో పీఏసీ చైర్మన్ పదవి ఎవరు తీసుకున్నారో కాంగ్రెస్ చెప్పాలని హరీశ్‌రావు డిమాండ్ చేశారు. పబ్లిక్ అకౌంట్స్ కమిటీలో సభ్యులుగా ఎమ్మెల్యేలు ప్రశాంత్ రెడ్డి వేముల, గంగుల కమలాకర్, రేవూరి ప్రకాశ్ రెడ్డి, చిక్కుడు వంశీకృష్ణ, యెన్నం శ్రీనివాస్ రెడ్డి, రామ్ రావు పవార్, అహ్మద్ బిన్ అబ్దుల్లా బలాల, కూనంనేని సాంబశివరావు, ఎమ్మెల్సీలు జీవన్ రెడ్డి, భాను ప్రసాద్ రావు, ఎల్ రమణ, సత్యవతి రాథోడ్ నియామకం అయ్యారు.

# ఒడిషా తీరం దాటిన వాయుగుండం

**విశాఖపట్టణం,సెప్టెంబర్9(పీపుల్స్ మోటివేషన్):**

బంగాళాఖాతంలో ఏర్పడిన తీవ్ర వాయుగుండం భారత వాతావరణ శాఖ అంచనాలకు తగ్గట్టుగానే ఒడిశాలోని పూరీ దగ్గర ఉదయం 11:30 గంటలకు తీరం దాటింది. దీని ప్రభావం రాష్ట్రంలో మరో 24 గంటల పాటు ఉంటుందని వాతావరణ అధికారులు వెల్లడించారు. వాయుగుండం అదే తీవ్రతతో సోమవారం అర్ధరాత్రి వరకూ కొనసాగుతూ బలహీనపడుతుందని విశాఖ తుపాన్ హెచ్చరికల కేంద్రం అంచనా వేస్తోంది. శ్రీకాకుళం, విజయనగరం, అల్లూరి సీతారామరాజు, పార్వతీపురం మన్యం, విశాఖ, అనకాపల్లి జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్ జారీ చేశారు. అటు, తూ.గో, పశ్చిమగోదావరితో పాటు ఉమ్మడి కృష్ణా జిల్లాలకు ఎల్లో అలర్ట్ జారీ చేశారు. అలాగే, విశాఖ, తూ.గో జిల్లాలకు ఎ÷-లాష్ ఫ్లడ్స్ వచ్చే ప్రమాదం ఉన్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు హెచ్చరించారు. గంటకు 30 - 40 కిలోమీటర్ల వేగంతో గాలులు వీచే అవకాశం ఉందని పేర్కొన్నారు. మరోవైపు, వాయుగుండం ప్రభావంతో దక్షిణ ఒడిశా జిల్లాల్లో భారీ వర్షాలు కురుస్తాయని తెలిపారు. మల్కాన్‌గిరిలో లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయి.


తెలుగు దినపత్రిక
పీపుల్స్ మోటివేషన్
People's Motivation

## భారీగా నష్టపోయిన అంబానీ, ఆదానీ..



గత వారం స్టాక్ మార్కెట్‌కు చాలా నష్టాల్లో కొనసాగింది. ప్రపంచవ్యాప్తంగా స్టాక్ ఎక్స్ఛేంజీలలో ఈ క్షీణత ట్రెండ్ కొనసాగింది. గత శుక్రవారం కూడా సెన్సెక్స్, నిఫ్టీలు భారీగా పతనమయ్యాయి. దీని వల్ల దేశ ప్రపంచంలోని ధనికుల సంపద కూడా దెబ్బ తిన్నది. బ్లూమ్‌బెర్గ్ బిలియనీర్స్ ఇండెక్స్ ప్రకారం, ప్రపంచంలోని టాప్ 10 సంపన్నుల సంపద క్షీణించింది. దీనితో పాటు, ముఖేష్ అంబానీ, గౌతమ్ అదానీతో సహా భారతదేశంలోని చాలా మంది ధనవంతుల సంపద గత వారం తగ్గింది. ఈ సంపన్నుల ప్రస్తుత పరిస్థితిని ఒకసారి పరిశీలిద్దాం. బ్లూమ్‌బెర్గ్ బిలియనీర్స్ ఇండెక్స్ ప్రకారం, ఈ జాబితాలో ముఖేష్ అంబానీ 11వ స్థానంలో ఉన్నారు. ఇది ఏ భారతీయుడికైనా అత్యున్నత స్థాయి. అతని సంపద ఇప్పుడు 2.14 బిలియన్ డాలర్లు తగ్గి 111 బిలియన్ డాలర్లకు చేరుకుంది. గౌతమ్ అదానీకి 13వ స్థానంలో ఉన్నారు. అతని సంపద 757 మిలియన్ డాలర్లు తగ్గి 99.6 బిలియన్ డాలర్లకు చేరుకుంది. బ్లూమ్‌బెర్గ్ బిలియనీర్స్ ఇండెక్స్ ప్రకారం, ఈ కాలంలో షాపూర్ మిస్త్రీ, శివ్ నాడార్, సావిత్రి జిందాల్, దిలీప్ షాంఘ్వీ, అజీమ్ ప్రేమ్‌జీ, రాధాకిషన్ దమానీ, సునీల్ మిట్టల్, కుమార్ మంగళం బిర్లా, సైరస్ పూనావల్లా, లక్ష్మీ మిట్టల్ కూడా టాప్ 100 రిచ్‌లలో ఉన్నారు. వారందరి సంపద కూడా తగ్గిపోయింది. బ్లూమ్‌బెర్గ్ బిలియనీర్స్ ఇండెక్స్ ప్రకారం, ఎలోన్ మస్క్ ప్రపంచంలోనే అత్యంత ధనవంతుడు. కానీ, అతని సంపద 13.9 బిలియన్ డాలర్లు తగ్గి 237 బిలియన్ డాలర్లకు చేరుకుంది. రెండో స్థానంలో ఉన్న జెఫ్ బెజోస్ సంపద కూడా 6.08 బిలియన్ డాలర్లు తగ్గి 195 బిలియన్ డాలర్లకు చేరుకుంది. మూడవ స్థానం బెర్నార్డ్ ఆర్నాల్ట్ సంపద %వి%2.30 బిలియన్లు తగ్గింది. ఇప్పుడు నికర విలువ 181 బిలియన్ డాలర్లు. నాలుగో స్థానంలో ఉన్న మార్క్ జుకర్‌బర్గ్ నికర విలువ 5.75 బిలియన్ డాలర్లు తగ్గి 178 బిలియన్ డాలర్లకు చేరుకుంది. బిల్ గేట్స్ ఐదో స్థానంలో ఉన్నారు. అతని సంపద 1.18 బిలియన్ డాలర్లు తగ్గి 157 బిలియన్ డాలర్లకు చేరుకుంది.

## బ్యాంకు అకౌంట్లో పరిమితికి మించి డిపాజిట్లు చేస్తున్నారా?



నేటి కాలంలో ప్రతి ఒక్కరికీ బ్యాంకులో సేవింగ్స్ ఖాతా అవసరం. ప్రభుత్వ పథకాలన్నీ సద్వినియోగం చేసుకోవాలంటే బ్యాంకు ఖాతా తప్పనిసరి. అయితే అది లేకుండా డిజిటల్ లావాదేవీలు జరగవు. భారతదేశంలో బ్యాంకు ఖాతా తెరవడానికి ఎటువంటి పరిమితి లేదు. దీని కారణంగా ప్రతి వ్యక్తికి రెండు లేదా అంతకంటే ఎక్కువ బ్యాంకు ఖాతాలు ఉంటాయి. పొదుపు ఖాతాలో మీ డబ్బు కూడా సురక్షితంగా ఉంటుంది. అలాగే ఎప్పటికప్పుడు బ్యాంకు ఈ డిపాజిట్ చేసిన మొత్తానికి వడ్డీని కూడా ఇస్తుంది. నిబంధనల ప్రకారం, జీరో బ్యాలెన్స్ ఖాతా మినహా అన్ని ఖాతాలలో మినిమమ్ బ్యాలెన్స్ ఉంచడం అవసరం. లేకపోతే బ్యాంక్ మీకు పెనాల్టీని వసూలు చేస్తుంది. నిబంధనల ప్రకారం, మీరు మీ సేవింగ్స్ ఖాతాలో ఎంత డబ్బునైనా ఉంచుకోవచ్చు. దీనికి పరిమితి లేదు. అయితే మీ ఖాతాలో జమ చేసిన మొత్తం ఎక్కువై అది ఆదాయపు పన్ను పరిధిలోకి వస్తే, ఆ ఆదాయ మూలాన్ని మీరు చెప్పాల్సి ఉంటుందని గుర్తించుకోండి. ఇది కాకుండా, బ్యాంకు శాఖకు వెళ్లి నగదు డిపాజిట్ చేయడానికి, నగదు ఉపసంహరించుకోవడానికి పరిమితి ఉంది. కానీ చెక్కు లేదా ఆన్‌లైన్ మాధ్యమం ద్వారా మీరు సేవింగ్స్ ఖాతాలో రూ. 1 నుండి వేల, లక్షలు, కోట్ల వరకు ఎంత మొత్తాన్ని అయినా డిపాజిట్ చేయవచ్చు. రూ.50,000 లేదా అంతకంటే ఎక్కువ నగదును బ్యాంకులో డిపాజిట్ చేస్తే, దానితో పాటు మీ పాన్ నంబర్‌ను కూడా అందించాలని నిబంధన చెబుతోంది. మీరు ఒక రోజులో రూ. 1 లక్ష వరకు నగదు డిపాజిట్ చేయవచ్చు. అలాగే మీరు మీ ఖాతాలో క్రమం తప్పకుండా నగదు జమ చేయకపోతే ఈ పరిమితి రూ. 2.50 లక్షల వరకు ఉంటుంది. ఇది కాకుండా, ఒక వ్యక్తి తన ఖాతాలో ఒక ఆర్థిక సంవత్సరంలో గరిష్టంగా రూ.10 లక్షల నగదు జమ చేయవచ్చు. ఒక వ్యక్తి ఆర్థిక సంవత్సరంలో రూ. 10 లక్షల కంటే ఎక్కువ నగదు డిపాజిట్ చేస్తే ఆ విషయాన్ని బ్యాంకు ఆదాయపు పన్ను శాఖకు తెలియజేయాలి.



# వచ్చే మూడు నెలల్లో బంగారం ధర భారీగా పెరగనుంది?

మీరు బంగారంపై పెట్టుబడి పెట్టాలని లేదా బంగారం కొనాలని ఆలోచిస్తున్నట్లయితే, ఆలస్యం చేయకుండా ఇప్పుడే ఈ పని చేయండి. ఈ ఏడాది చివరి మూడు నెలల్లో బంగారం ధర ఆకాశాన్ని తాకనుందని మార్కెట్ నిపుణులు పేర్కొంటున్నారు. మార్కెట్ ద్రవ్యోల్బణం కొత్త రికార్డును నెలకొల్పే అవకాశం ఉంది. రాబోయే పండుగ సీజన్‌తో పాటు ఈ ద్రవ్యోల్బణం వెనుక అనేక అంశాలు ఉన్నాయి. సంవత్సరం ప్రారంభంలో ఆమోదించిన బడ్జెట్‌లో బంగారంపై కస్టమ్ డ్యూటీ తగ్గించింది కేంద్రం. దీని కారణంగా బంగారం ధరలో గణనీయమైన తగ్గుదల కనిపించింది. ఆ సమయంలో బంగారం ధర 10 గ్రాములకు రూ.70,000 దిగువకు పడిపోయింది. కానీ ఇటీవలి కాలంలో భారతదేశం మళ్లీ తన బంగారం నిల్వను పెంచుతున్నట్లు ప్రకటించింది. దానితో బంగారం ధరలు పెరుగుతున్నాయి. గణేష్ చతుర్థితో దేశంలో పండుగల సీజన్ ప్రారంభమైంది. అలాగే పెళ్లిళ్ల సీజన్ ప్రారంభం కానుంది. అటువంటి పరిస్థితిలో దేశవ్యాప్తంగా ఆభరణాలకు డిమాండ్ పెరుగుతుంది. ఫలితంగా బంగారం ధర పెరుగుతుంది. ధన్‌తేరస్‌లో దేశంలో బంగారానికి డిమాండ్ ఏడాది పొడవునా ఎక్కువగానే ఉంది. మార్కెట్ నిపుణుల అభిప్రాయం ప్రకారం, ఈ సంవత్సరం ధన్‌తేరస్‌లో బంగారం ధర కొత్త రికార్డును సృష్టించవచ్చు. అమెరికాలో పెరుగుతున్న మాంద్యం దృష్ట్యా, ఫెడరల్ రిజర్వ్ బ్యాంక్ తన వడ్డీ రేట్లను తగ్గించవచ్చు. అమెరికాలో మాంద్యం ఏర్పడడానికి కారణం అక్కడ జరిగిన అధ్యక్ష ఎన్నికలే. ఇలాంటి సమయంలో వడ్డీరేట్లను తగ్గించాలని అమెరికా ప్రభుత్వంపై ఒత్తిడి వస్తోంది. వడ్డీరేట్ల తగ్గింపు నిర్ణయం రాగానే బంగారం ధర పెరుగుతుంది. ప్రపంచంలో కష్టాల మేఘాలు కమ్ముకున్నప్పుడల్లా బంగారం ధర మరింత పెరుగుతుంది. ప్రస్తుతం ఇజ్రాయెల్-హమాస్, రష్యా-ఉక్రెయిన్ సహా ప్రపంచంలోని అనేక ప్రాంతాల్లో యుద్ధం జరుగుతోంది. రానున్న కాలంలో పరిస్థితి మరింత దిగజారితే బంగారం ధర మరింత పెరిగే అవకాశం ఉంది. బంగారం కష్ట సమయాల్లో బీమా లాగా పనిచేస్తుంది. భౌగోళిక రాజకీయ ఉద్రిక్తత కారణంగా ప్రపంచ సరఫరా చాలా వరకు ప్రభావితమైంది.




## నష్టాలబారిన స్టాక్ మార్కెట్లు..



దేశీయ స్టాక్ మార్కెట్లు వరుస నష్టాలబారిన పడుతున్నాయి. మదుపరులు లాభాల స్వీకరణకే మొగ్గు చూపుతున్నారు. శుక్రవారం ఒక్కరోజే సెన్సెక్స్ 1,017, నిఫ్టీ 293 పాయింట్లు పతనమయ్యాయి. ఈ క్రమంలోనే గత వారం సూచీలు భారీ ఎత్తున క్షీణించాయి. అంతకుముందు వారం ముగింపుతో చూస్తే బీఎస్ఈ ప్రధాన సూచీ సెన్సెక్స్ 1,181.84 పాయింట్లు దిగజారి 81,183.93 వద్ద నిలిచింది. అలాగే ఎన్ఎస్ఈ సూచీ నిఫ్టీ సైతం 383.75 పాయింట్లు కోల్పోయి 24,852.15 దగ్గర ముగిసింది. మార్కెట్లు నూతన గరిష్ఠాల వద్ద ఉండటంతో ఇన్వెస్టర్లు అమ్మకాల ఒత్తిడిని ఎదుర్కొన్నారు. ఈ వారం కూడా సెల్లింగ్ ప్రెషర్ కొనసాగవచ్చని మెజారిటీ నిపుణుల అభిప్రాయం. గ్లోబల్ స్టాక్ మార్కెట్లు, విదేశీ సంస్థాగత మదుపరుల పెట్టుబడులు, అంతర్జాతీయ పరిణామాలు, డాలర్‌తో పోల్చితే రూపాయి మారకం విలువ ఈ వారం కూడా భారతీయ స్టాక్ మార్కెట్ల తీరును నిర్దేశించనున్నాయి. ఇక అమ్మకాల ఒత్తిడి ఎదురైతే నిఫ్టీకి 24,500 పాయింట్ల స్థాయి కీలకమైనదనుకోవచ్చు. దీనికి దిగువన ముగిస్తే 24,300 పాయింట్ల స్థాయిని మద్దతుగా చెప్పుకోవచ్చని అత్యధిక నిపుణుల మాట. అయితే సూచీలు పరుగందుకుంటే ఈ వారం 25,300-25,500 మధ్యకు నిఫ్టీ వెళ్లవచ్చని కూడా చెప్తున్నారు.

## కొత్త ఫీచర్స్ విడుదలైన హీరో స్పెండర్ బైక్..



హీరో మోటో కార్ప్ బైకులకు ఉన్న క్రేజ్ డిమాండ్ గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన పని లేదు. ద్విచక్ర వాహన వినియోగదారులు ఎక్కువ శాతం మంది ఇష్టపడే బైక్స్ లో హీరో బైక్స్ కూడా ఒకటి.అయితే ఇప్పటికే చాలా రకాల బైక్స్ ని మార్కెట్ లోకి విడుదల చేసిన విషయం తెలిసిందే. ఇది ఇలా ఉంటే తాజాగా కొత్త ఫీచర్ తో కూడిన కొత్త స్ప్లెండర్ బైకును హీరో కంపెనీ ఇటీవలె మార్కెట్లోకి విడుదల చేసింది. మరి ఇటీవల విడుదల చేసిన ఈ బైక్ కి సంబంధించి మరిన్ని వివరాల్లోకి వెళితే.. ఫ్రంట్ డిస్క్ బ్రేక్ తో అప్‌డేట్ చేసిన స్ప్లెండర్ చాలా సరసమైన ధరకు కొనుగోలు చేయడానికి అందుబాటులో ఉంది. దీని ఎక్స్ షోరూమ్ ధర రూ.83,461 గా ఉంది. ఈ డిస్క్ బ్రేక్ ఫీచర్ స్ప్లెండర్ ప్లస్ శుజుజ వేరియంట్‌లో మాత్రమే అందుబాటులో ఉంది. ఈ హీరో స్ప్లెండర్ ప్లస్ ఎక్స్‌టెక్ బైక్‌లో 97.2 సిసి సింగిల్ సిలిండర్ ఎయిర్ కూల్డ్ పెట్రోల్ ఇంజన్ ఉంది. ఇది గరిష్టంగా 7.9 బిహెచ్‌పీ పవర్, 8.05 ఎన్ఎమ్ గరిష్ట టార్క్‌ను ఉత్పత్తి చేయగలదు. ఇది 4-స్పీడ్ గేర్ బాక్స్‌ను కూడా పొందుతుంది. కొత్త మోటార్ సైకిల్ బ్లాక్ స్పార్క్లింగ్ బ్లూ, బ్లాక్ టోర్నాడో గ్రే, బ్లాక్ రెడ్ అనే 3 ఆకర్షణీయమైన రంగులలో అందుబాటులో ఉంది. ఎల్ఈడీ హెడ్‌ల్యాంప్, బ్లూటూత్ కనెక్టివిటీతో కూడిన డిజిటల్ ఇన్‌స్ట్రుమెంట్ కన్సోల్, ×3మా స్టార్ట్ స్టాప్ సిస్టమ్. బైక్‌లో సైడ్ స్టాండ్ కట్ ఆఫ్‌తో సహా వివిధ ఫీచర్లు ఉన్నాయి. హీరో స్ప్లెండర్ ప్లస్ వెనుక 130 డ్రమ్ బ్రేక్ సిస్టమ్‌తో ముందు 240ఎఎ డిస్క్ బ్రేక్‌ను పొందుతుంది. ఇందులో ×దీూ కూడా ఉంది. ఇది ముందు వైపున టెలిస్కోపిక్ ఫోర్కులు, వెనుక వైపున 5 దశల సర్దుబాటు చేయగల డ్యూయల్ షాక్ సస్పెన్షన్ సెటప్ ను కలిగి ఉంది.

## ఖాతాదారులను హెచ్చరించిన ఎస్‌బీఐ..




ప్రస్తుతం సైబర్ నేరాలు పెరిగిపోతున్నాయి. ప్రజల అత్యాశను, తెలియని తనాన్ని ఆసరాగా చేసుకొని కొందరు మోసాలకు పాల్పడుతున్నారు. దీంతో దేశంలో రోజురోజుకీ సైబర్ నేరాల బారిన పడుతోన్న వారి సంఖ్య పెరుగుతోంది. ప్రపంచంలో ఎక్కడో కూర్చొని మన ఖాతాల్లోని డబ్బులను కాజేస్తున్నారు కేటుగాళ్లు. ముఖ్యంగా నకిలీ మెసేజ్‌ల ద్వారా ఖాతాలను హ్యాక్ చేస్తూ డబ్బులు కాజేస్తున్నారు. తాజాగా ఇలాంటి ఓ రకమైన మోసం వెలుగులోకి వచ్చింది. ప్రముఖ ప్రభుత్వ రంగ బ్యాంక్ ఎస్‌బీఐ తమ ఖాతాదారులను అలర్ట్ చేసింది. నకిలీ మెసేజ్‌ల ద్వారా ఖాతాల నుంచి డబ్బులు విత్‌డ్రా అవుతున్నట్లు అధికారులు హెచ్చరిస్తున్నారు. ఎస్‌బీఐ పేరితో వచ్చే ఫేక్ మెసేజ్‌ల పట్ల అప్రమత్తంగా ఉండాలని ప్రభుత్వం జారీ చేసిన సలహాలో పేర్కొంది. గత కొన్ని రోజుల నుంచి రివార్డ్ పాయింట్ల పేరుతో ఓ మోసం వెలుగులోకి వచ్చిన విషయం తెలిసిందే. ఎస్‌బీఐ పేరుతో రివార్డులను క్లైమ్ చేసుకోవాలంటూ కొందరు సైబర్ నేరస్థులు నకిలీ మెసేజ్‌లను సర్క్యులేట్ చేశారు. వీటిని ఓపెన్ చేసి, వ్యక్తిగత వివరాలు అందజేసి మోసపోయి కేసులు ఇటీవల చాలా వెలుగులోకి వచ్చాయి. ఈ నేపథ్యంలో తాజాగా ఈ విషయమై ఎస్‌బీఐ ఖాతాదారులను అలర్ట్ చేసింది. ఈమెయిల్స్, మెసేజ్‌లతో పాటు సోషల్ మీడియాలో రివార్డ్స్ పాయింట్స్ పేరిట వస్తున్న ఫ్రాడ్ మెసేజ్‌లతో జాగ్రత్తగా ఉండాలని సూచిస్తున్నారు. ఎస్‌బీఐ నెట్ బ్యాంకింగ్ రివార్డ్ పాయింట్ పేరుతో ఓ మెసేజ్ వైరల్ అవుతోంది. ఈ మెసేజ్ ప్రకారం రూ. 9980 విలువైన పాయింట్లను రీడీమ్ చేసుకోవాలని సందేశంలో పేర్కొంటున్నారు. అయితే ఈ పాయింట్స్‌ను రీడిమ్ చేసుకోవాలంటే ఒక ఏపీకే ఫైల్‌ను డౌనల్‌లోడ్ చేసుకోవాలని సూచిసత్ఉన్నారు. అయితే ఈ ఏపీకే ఫైల్‌ను పొరపాటున డౌన్‌లోడ్ చేశారో ఇక మీ ఫోన్ సైబర్ నేరగాళ్ల చేతుల్లోకి వెళ్లడం ఖాయం. దీంతో ఈ ఫోన్‌లో ఉన్న డేటా మొత్తం వారి చేతుల్లోకి వెళ్లిపోతాయి. దీంతో మీ ఓటీపీలను సైబర్ నేరస్థులు యాక్సెస్ చేస్తారు. వాట్సాప్‌లో కూడా ఇలాంటి మెసేజ్‌లు వస్తున్నాయని వీటిపట్ల జాగ్రత్తగా ఉండాలని ఎస్‌బీఐ ఓ ప్రకటనలో తెలిపింది. చూశారుగా ఉచితంగా రివార్డ్ పాయింట్స్ వస్తున్నాయని క్లిక్ చేశారో ఇక మీ పని అంతే అవుతుంది. రివార్డ్ పాయింట్లకు సంబంధించి ఎస్‌బీఐ అధికారిక యాప్‌నే విశ్వసించాలి.

## ప్రపంచంలో రెండో అతిపెద్ద 5జి స్మార్ట్‌ఫోన్ మార్కెట్‌గా భారత్ ..!

ప్రపంచంలోనే భారత్ రెండో అతిపెద్ద 5 జి స్మార్ట్‌ఫోన్ మార్కెట్‌గా అగ్రరాజ్యం అమెరికాను దాటి ఘనత సాధించింది. కౌంటర్ పాయింట్ రీసెర్చ్ తాజాగా విడుదల చేసిన నివేదిక ప్రకారం... 5 జి స్మార్ట్‌ఫోన్ మార్కెట్‌లో చైనా మొదటి స్థానంలో ఉంది. ఇది ప్రపంచవ్యాప్తంగా 32 శాతం వాటాను కలిగి ఉండగా, భారత్ 13 శాతం వాటాను కలిగి ఉందని నివేదిక తెలిపింది. గ్లోబల్‌గా 5 జి మొబైల్ల వాడకంలో గతేడాదితో పోలిస్తే 2024 మొదటి అర్ధ భాగంలో 20 శాతం పెరిగిందని కౌంటర్ పాయింట్ రీసెర్చ్ నివేదిక తెలిపింది. 5 జి ఫోన్లలో యాపిల్ మొబైళ్లను ఎక్కువగా వాడుతున్నారని నివేదిక పేర్కొంది. కౌంటర్ పాయింట్ రీసెర్చ్ నివేదిక ప్రకారం.. ప్రపంచవ్యాప్తంగా అత్యధికంగా 5జి మొబైళ్లు వాడుతున్న దేశాల్లో అమెరికా తర్వాత భారత్ రెండో స్థానంలో నిలిచింది. ఇప్పటివరకు ఈ స్థానంలో ఉన్న చైనాను వెనక్కి నెట్టి భారత్ ఒక స్థానం ముందుకు చేరింది. 5 జి ఫోన్లలో ఎక్కువగా యాపిల్ మొబైళ్లను వాడుతున్నారు. ప్రపంచవ్యాప్తంగా ఈ కేటగిరీలో 25 శాతం కంటే ఎక్కువ వాటా యాపిల్ సొంతం చేసుకుంది. ఐఫోన్ 15, 14 సిరీస్‌ల్లో ఈ సాంకేతికతను ఎక్కువగా వాడుతున్నారు. బడ్జెట్ విభాగంలో ఎక్కువగా షావోమీ, వివో, శామ్‌సంగ్ ఇతర బ్రాండ్‌లకు చెందిన మొబైళ్లను వాడుతున్నారు. 5 జి వాడుతున్నవారిలో 21 శాతం మంది శామ్‌సంగ్ గెలాక్సీ ఏ సిరీస్, ఎస్24 సిరీస్‌లను ఉపయోగిస్తునారు. ఇప్పటికే ఈ టెక్నాలజీ కొన్ని ప్రాంతాల్లో వాడుతున్నా పూర్తిస్థాయిలో ఇంకా దాన్ని వినియోగించడం లేదు. 4 జి కంటే కొన్ని రెట్ల వేగంతో ఇంటర్నెట్ పనిచేస్తుంది. 4 జి లో ఒక సినిమా డౌన్‌లోడ్ కావాలంటే కొన్ని నిమిషాలు పడితే.. ఇందులో రెప్పపాటులోనే అల్ట్రా హెచ్‌డీ సినిమాలు డౌన్‌లోడ్ చేసుకోవచ్చు.



తెలుగు దినపత్రిక
పీపుల్స్ మోటివేషన్
People's Motivation
మంగళవారం । సెప్టెంబర్ । 10 । 2024



# ఈ ప్రాంతంలో క్రికెట్‌పై బ్యాన్..

### బ్యాట్ పట్టుకుని కనిపిస్తే మోత మోగినట్టే



గతంలో కొన్ని దేశాలే ఆడే ఆట క్రికెట్. మారిన పరిస్థితుల్లో ఇప్పుడు ప్రపంచమంతా వ్యాపించింది. చిన్నపిల్లల నుంచి నడివయసు వాళ్ల వరకూ సమయం దొరికితే చాలు బ్యాట్, బాల్ అందుకుంటారు.గల్లీల్లో, ఇరుకు వీధుల్లో బుల్లి క్రికెటర్లు ఎందరో మనకు కనిపిస్తుంటారు. ఈ టీ20ల యుగంలో క్రికెట్ మరింత పాపులర్ అవుతున్న వేళ.. యూరప్ దేశాల్లోని ఓ నగరం మాత్రం కీలక నిర్ణయం తీసుకుంది. తమ ప్రాంతంలో క్రికెట్‌పై నిషేధం విధించింది. ఒకవేళ ఎవరైనా ఈ కట్టుబాటును ఉల్లంఘిస్తే భారీగా జరిమానా విధించేందుకు సిద్ధమైంది. ఇటలీలోని మొన్‌ఫాల్కొనే అనే నగరం ప్రకృతి అందాలకు నెలవు. అడ్రియాటిక్ సముద్రపు ఒడ్డున గల ఈ సిటీ చాలా చూడముచ్చటగా ఉంటుంది. అంతా కలిపితే 30 వేలకు మించని జనాభా. క్రికెట్ పిచ్ తయారీకి పెద్దమొత్తంలో డబ్బులు కావాలి. పైగా మ్యాచ్‌ల నిర్వహణకు ఓ చిన్నపాటి స్టేడియం అయినా అవసరం. కానీ, పిచ్ తయారీకి ఆ నగరం మున్సిపల్ ఖజానాలో డబ్బులు లేవు. స్టేడియం నిర్మాణానికి అవసరమైన భారీ స్థలంగానీ మొన్‌ఫాల్కొనేలో లేదు. పైగా క్రికెట్ ఆడే సమయంలో బంతి తగిలితే పెద్ద ప్రమాదమే. అందుకనే మేయర్ అన్నా మరియా సిసింట్ క్రికెట్‌ను ప్రోత్సహించకూడదనే ఉద్దేశంతో నిషేధం విధించారు. నగరవాసులు ఎవరూ క్రికెట్ ఆడొద్దని ఆమె హుకూం జారీ చేశారు. తమ మాటను పెడ చెవిన పెడుతూ ఎవరైనా క్రికెట్ ఆడినట్టు తెలిస్తే.. భారీ జరమానా తప్పదని మేయర్ అన్నా మరియా ప్రజలను హెచ్చరించారు. అయినా సరే ఎవరైనా క్రికెట్ బ్యాటు, బంతితో కంటపడితే.. 100 యూరోలు అంటే భారతీయ కరెన్సీలో 9 వేల రూపాయలు ఫైన్ వేస్తామని ఆమె వార్నింగ్ ఇచ్చారు. అయితే మేయర్ నిర్ణయంపై మొన్‌ఫాల్కొనే ప్రజలు భిన్నాభిప్రాయాలు వ్యక్తం చేస్తున్నారు. కొందరు పెద్దవాళ్లు ఆమె వైఖరిని అభినందిస్తున్నారు. కానీ.. యూత్ మాత్రం రాంగ్ డెసిషన్ అంటున్నారు. నగరంలో జాగ లేదని చెప్పి క్రికెట్‌పై నిషేధం విధించడం ఏంటి? అని మేయర్‌ను విమర్శిస్తున్నారు.

## మూడోసారి రిటైర్మెంట్ ప్రకటించిన స్టార్ క్రికెటర్..




సాధారణంగా అంతర్జాతీయక్రికెట్ లోకి అడుగుపెట్టి కొన్ని సంవత్సరాల పాటు జాతీయ జట్టు తరఫున ప్రాతినిధ్యం వహించిన ఆటగాళ్ళు ఏదో ఒక సమయంలో తమ కెరియర్ కి రిటైర్మెంట్ ప్రకటించడం చేస్తూ ఉంటారు అన్న విషయం తెలిసిందే.ఎవరైనా ఆటగాడు ఇలా రిటైర్మెంట్ ఆలోచన చేశారు అంటే చాలు ఆ తర్వాత ఆటగాళ్లు క్రికెట్తో ఎలాగోలా సంబంధాలు పెట్టుకోవడానికి ఇష్టపడుతూ ఉంటారు. ఈ క్రమంలోనే కొంతమంది కోచ్ లుగా అవతారం ఎత్తితే ఇంకొంతమంది వ్యాఖ్యాతలుగా మారిపోతూ తమ గాత్రంతో క్రికెట్ మ్యాచ్లను ఉత్కంఠ భరితంగా మారుస్తూ ఉంటారు అని చెప్పాలి. కానీ ఈ మధ్యకాలంలో మాత్రం రిటైర్మెంట్ విషయంలో అటు స్టార్ క్రికెటర్లు ఆలోచిస్తున్న తీరు అందర్నీ ఆశ్చర్యానికి గురిచేస్తుంది. ఒకప్పుడు తమ ఆటకు వీడ్కోలు పలికిన తర్వాత.. ప్లేయర్లు ఎవరూ కూడా మళ్లీ క్రికెట్ ఆడాలని అనిపించిన రిటైర్మెంట్ వెనక్కి తీసుకునేవారు కాదు. ఈ మధ్యకాలంలో మాత్రం ఇలా వీడ్కోలు పలకడం మళ్ళీ రిటైర్మెంట్ ని తీసుకోవడం సర్వసాధారణంగా మారిపోయింది. ఇంగ్లాండు స్టార్ క్రికెటర్ మోయిన్ అలీ కూడా ఇప్పటివరకు రెండు సార్లు రిటైర్మెంట్ ప్రకటించి మళ్లీ యూ టర్న్ తీసుకున్నాడు. ఇక ఇప్పుడు మూడో సారి తన అంతర్జాతీయక్రికెట్ కెరీర్ కు రిటైర్మెంట్ ప్రకటిస్తున్నట్లు తెలిపాడు. నేను దేశం తరఫున ఎన్నో ఏళ్లపాటు క్రికెట్ ఆడాను. యువకులకు అవకాశం ఇవ్వాల్సిన సమయం వచ్చింది. అంటూ ఒక ఇంటర్వ్యూలో చెప్పుకొచ్చాడు. అయితే ఇప్పటికే రెండుసార్లు రిటైర్మెంట్ ప్రకటించి యు టర్న్ తీసుకున్న మోయున్ అలీ ఈసారి మాత్రం అలా చేయబోను అంటూ చెప్పుకొచ్చాడు.

## భారత క్రికెట్ శక్తివంతం అవ్వడానికి.. అసలు కారణం అదే



క్రికెట్ అనేది పాశ్చాత్య దేశాల ఆట. కానీ అదే క్రికెట్ కి ఇండియాలో ఏ రేంజ్ లో క్రేజీ ఉందో ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు. ఇక ప్రపంచ దేశాలలో ఏ కంట్రీలో లేని విధంగా ఇండియాలో క్రికెట్ ని అమితంగా ఆదరిస్తూ అభిమానిస్తూ ఉంటారు క్రీడాభిమానులు.క్రికెట్ మ్యాచ్ వస్తుంది అంటే చాలు ఎన్ని పనులు ఉన్నా సరే పక్కన పెట్టేసి టీవీలకు అతుక్కుపోతూ ఉంటారు అన్న విషయం తెలిసిందే.అయితే ఇండియాలో క్రికెట్ కి ఈ రేంజ్ లో క్రేజీ ఉంది కాబట్టి భారత క్రికెట్ బోర్డుకు భారీగా ఆదాయం వస్తూ ఉంటుంది. ఇలాంటి ఆదాయంతోనే ప్రస్తుతం బీసీసీఐ వరల్డ్ క్రికెట్లో రిచెస్ట్ క్రికెట్ బోర్డుగా హవా నడిపించగలుగుతూ ఉంది. ఒక రకంగా ఐసీసీకి భారీగా విరాళాలు ఇచ్చేది కూడా అటు భారత క్రికెట్ బోర్డ్ అనడంలో ఎలాంటి సందేహం లేదు. అందుకే ఇక బిసిసిఐ ఏది చెప్తే.. ఐసీసీ కూడా అదే ఫాలో అవుతూ ఉంటుంది అన్న విషయం తెలిసిందే. అయితే బీసీసీఐ ప్రారంభించిన ఐపిఎల్ కారణంగా అటు భారత క్రికెట్ బోర్డు కు వచ్చే ఆదాయం రెట్టింపు అయింది. ఇలా అంతర్జాతీయ క్రికెట్లో భారత క్రికెట్ బోర్డు అత్యంత శక్తివంతమైన స్థాయికి చేరుకోవడానికి గల కారణం ఏంటి అన్న విషయాన్ని మాజీ క్రికెటర్ రాహుల్ ద్రవిడ్ చెప్పుకొచ్చాడు. ఇటీవల ఒక కార్యక్రమంలో మాట్లాడుతూ.. దేశం నలుమూలల నుంచి నైపుణ్యం వెలుగులోకి రావడమే ఇలా భారత క్రికెట్ శక్తివంతమైన స్థాయికి చేరుకోవడానికి కారణం అంటూ రాహుల్ ద్రవిడ్ అభిప్రాయం వ్యక్తం చేశాడు. మా కాలంలో కేవలం ప్రధాన నగరాల నుంచి మాత్రమే మంచి క్రికెటర్లు తెరమిదికి వచ్చేవారు. అయితే మారుమూల ప్రాంతాల్లో ప్రతిభ గల క్రికెటర్లు ఉన్నప్పటికీ వాళ్ళు తెరమీదకి వచ్చేందుకు మార్గం ఉండేది కాదు. కానీ ఈ మధ్యకాలంలో దేశవాలి క్రికెట్ అత్యంత బలంగా మారిపోయింది అంటూ రాహుల్ ద్రవిడు చెప్పుకొచ్చాడు.

## పరువు పోగొట్టుకున్న ఇంగ్లాండ్ కెప్టెన్?



క్రికెట్ మ్యాచ్ జరుగుతున్న సమయంలో అంపైర్లు సరైన నిర్ణయం తీసుకునే విధంగా ఎప్పటికప్పుడు సరికొత్త టెక్నాలజీ అందుబాటులోకి వస్తూ ఉంటుంది అన్న విషయం తెలిసిందే.ఇక ఇలాంటి టెక్నాలజీలలో అటు డిఆర్ఎస్ కూడా ఒకటి ఫీల్డ్ ఎంపైర్ నిర్ణయాన్ని ప్రకటించిన తర్వాత ఎంపైర్ నిర్ణయం పై ఏదైనా సందేహం ఉంటే ఇరు జట్ల ఆటగాళ్లు డిఆర్ఎస్ తీసుకునేందుకు అవకాశం ఉంటుంది డిఆర్ఎస్ ను డెసిషన్ రివ్యూ సిస్టం అని అంటూ ఉంటారు. అయితే ఫీల్డ్ ఎంపైర్ నిర్ణయాన్ని సవాలు చేసినప్పుడు థర్డ్ అంపైర్ సరికొత్త టెక్నాలజీని ఉపయోగించుకుని అన్ని యాంగిల్స్ లో అక్కడ జరిగిన ఘటనను పరీక్షించిన తర్వాత ఇక ఫీల్డ్ ఎంపైర్ నిర్ణయం తప్ప ఒప్ప అన్న విషయాన్ని ప్రకటిస్తూ ఉంటారు అన్న విషయం తెలిసిందే. అయితే ఒక మ్యాచ్ జరుగుతున్న సమయంలో కేవలం బిఆర్ఎస్ తీసుకోవడం విషయంలో ఒక జట్టుకి కేవలం పరిమిత అవకాశాలు మాత్రమే ఉంటాయి. ఈ క్రమంలోనే సరైన సమయంలో మాత్రమే ఈ బిఆర్ఎస్ ను ఉపయోగించుకోవాల్సి ఉంటుంది. లేదంటే జట్టుకు అది మైనస్ గా మారుతుంది. అయితే ఇలా రివ్యూ తీసుకోవడం విషయం లో ఇంగ్లాండ్ కెప్టెన్ ఓలి ఫోప్ పరువు పోగొట్టుకున్నాడు. రివ్యూల విషయంలో ఆయన కచ్చితంగా వ్యవహరించలేక చివరికి చివరికి నవ్వుల పాలవుతున్నాడు. ఇప్పటి వరకు టెస్ట్ ఫార్మాట్లో ఆయన ఒక్క రివ్యూ కూడా నెగ్గలేదు. ఇప్పటి వరకు కెప్టెన్ గా అతను పది రివ్యూలు తీసుకోగా.. అన్నిసార్లు కూడా రివ్యూలలో అతనికి ప్రతికూలం గానే తీర్పు వచ్చింది. వరల్డ్ క్రికెట్లో ఇప్పటి వరకు ఏ కెప్టెన్ కూడా టెస్ట్ ఫార్మాట్లో ఎన్నిసార్లు వరుసగా రివ్యూలు ఫెయిల్ అవ్వలేదు. దీంతో ఓలి ఫోప్ రివ్యూల విషయం లో ఒక సక్సెస్ఫుల్ కెప్టెన్ అంటూ సోషల్ మీడియాలో కామెంట్లు చేస్తున్నారు ఎంతోమంది క్రికెట్ ఫ్యాన్స్.

## ఛాంపియన్ సబలెంకా మహిళల సింగిల్స్ టైటిల్ కైవసం



మహిళల సింగిల్స్ టైటిల్‌ను రెండో సీడ్ బెలారస్ స్టార్ అర్యాన సబలెంకా సొంతం చేసుకుంది. సుమారు రెండు గంటల పాటు సాగిన ఉత్కంఠభరిత టైటిల్ పోరులో సబలెంకా కెరీర్‌లోనే అత్యుత్తమ ప్రదర్శన కనబరిచింది. ఆరో సీడ్ అమెరికా అమ్మాయి జెస్సికా పెగులాపై 7-5, 7-5తో వరుస సెట్లలో విజయం సాధించింది. తొలిసారి యు.ఎస్ ఓపెన్ మహిళల సింగిల్స్ కిరీటం దక్కించుకుంది. సబలెంకా కెరీర్‌లో ఇది మూడో గ్రాండ్‌స్లామ్ టైటిల్ విజయం కాగా.. ఈ సీజన్‌లోనే రెండోది. ఈ ఏడాది ఆరంభంలో ఆస్ట్రేలియన్ ఓపెన్ టైటిల్ సాధించిన సబలెంకా టెన్నిస్ ఓపెన్ చరిత్రలో ఓ సీజన్‌లో రెండు హార్డ్‌కోర్టు గ్రాండ్‌స్లామ్ టైటిళ్లు (ఆస్ట్రేలియన్, యు.ఎస్ ఓపెన్) సాధించిన ఐదో క్రీడాకారిణిగా నిలిచింది. మహిళల సింగిల్స్ ఫైనల్ అంచనాలకు భిన్నంగా సాగింది. తొలిసారి గ్రాండ్‌స్లామ్ ఫైనల్లో పోటీపడిన జెస్సికా పెగులా కండ్లుచెదిరే పోరాట పటిమ చూపించింది. ఆఖరు పాయింట్ వరకు గట్టి పోటీ ఇచ్చింది. రెండు గంటల టైటిల్ పోరులో సబలెంకా ఎక్కడా సులువుగా పాయింట్లు సాధించలేదు. ప్రతి పాయింట్ కోసం చెమటొడ్చక తప్పలేదు. నెట్ గేమ్ వద్ద పెగులాపై పైచేయి సాధించిన సబలెంకా.. ఫైనల్లో విజయం సాధించింది. నెట్ వద్ద సబలెంకా 18 పాయింట్లు సాధించగా.. పెగులా కేవలం ఐదు పాయింట్లు సాధించింది. సబలెంకా రెండు సెట్లలో ఏకంగా ఆరు సార్లు పెగులా సర్వ్‌ను బ్రేక్ చేసింది. పెగులా సైతం నాలుగు బ్రేక్ పాయింట్లు సాధించినా.. సబలెంకాపై పైచేయి సాధించటంలో విఫలమైంది. సబలెంకా ఆరు ఏస్‌లు కొట్టగా.. జెస్సికా నాలుగు ఏస్‌లు సంధించింది. విన్నర్ల పరంగా సబలెంకా 40 విన్నర్లు గెలుపొందగా.. జెస్సికా 17 విన్నర్లను మాత్రమే గెల్చుకుంది. పాయింట్ల పరంగా 88-79తో సబలెంకా పైచేయి సాధించింది.

## బంగ్లా టెస్ట్‌కు జట్టు ఎంపికలో గంభీర్ మార్క్



దులీప్ ట్రోఫీ జరుగుతుండగానే సెప్టెంబర్ 19 నుంచి బంగ్లాదేశ్ జట్టుతో జరిగే టెస్ట్ సిరీస్ కు బీసీసీఐ టెస్ట్ జట్టును ఎంపిక చేసింది.. అయితే ఈసారి ఎంపికలో సాంప్రదాయ విధానానికి బీసీసీఐ చెక్ పెట్టింది.మొహమాటం లేకుండా ముగ్గురు ఆటగాళ్లపై వేటు వేసింది. 2022 డిసెంబర్ లో రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన రిషబ్ పంత్ కు అవకాశం కల్పించింది. రిషబ్ పంత్ ఇటీవలి ఐపిఎల్ లో ఢిల్లీ జట్టుకు నాయకత్వం వహించాడు. 14 మ్యాచ్లలో 446 రన్స్ చేశాడు. ఆ తర్వాత టి20 వరల్డ్ కప్ జట్టులో చోటు దక్కించుకున్నాడు. శ్రీలంకతో జరిగిన వన్డే సిరీస్ కు కూడా ఎంపికయ్యాడు. ఇప్పుడు బంగ్లాదేశ్ జట్టుతో జరిగే టెస్ట్ సిరీస్ కు సెలెక్ట్ అయ్యాడు. సుదీర్ఘ విరమణ తర్వాత అతడు టెస్ట్ జట్టులోకి రీ ఎంట్రీ ఇవ్వనున్నాడు. దులీప్ ట్రోఫీలో భాగంగా ఇండియా- బీ జట్టుకు ఆడుతున్నాడు. ఫస్ట్ ఇన్నింగ్స్ లో విఫలమైనప్పటికీ.. సెకండ్ ఇన్నింగ్స్ లో సూపర్ ఇన్నింగ్స్ ఆడాడు. టెస్టులలో టి20 తరహా బ్యాటింగ్ చేసి, అర్ధ సెంచరీ పూర్తి చేసుకున్నాడు. పంత్ రీ ఎంట్రీ తో తెలుగు యువకుడు కేఎస్ భరత్ జట్టులో స్థానం కోల్పోయాడు. పంత్ మాత్రమే కాకుండా ధ్రువ్ జురెల్ సెలెక్ట్ అయ్యాడు. కేఎల్ రాహుల్ కు అవకాశం లభించినప్పటికీ.. అతడు కేవలం బ్యాటర్ కేటగిరి లోనే స్థానాన్ని దక్కించుకున్నాడు.. ఇక ఇటీవల ఇంగ్లాండ్ సిరీస్ లో ఓవర్ నైట్ స్టార్ అయిన సర్ఫరాజ్ ఖాన్ తన స్థానాన్ని మరోసారి పదిలం చేసుకున్నాడు.. ఇతడితోపాటు దేవదత్ పడిక్కల్, రజత్ పాటిదార్ ఇంగ్లాండ్ సిరీస్ ద్వారా భారత జట్టులోకి ఎంట్రీ ఇచ్చినప్పటికీ.. బంగ్లా తో జరుగుతున్న టెస్ట్ సిరీస్ లో వారికి అవకాశం లభించలేదు.. ఇక బౌలింగ్ విభాగంలో జస్ ప్రీత్ బుమ్రా, మహమ్మద్ సిరాజ్, ఆకాశదీప్, యశ్ దయాళ్ కు జట్టులో అవకాశం లభించింది. వీరిలో బుమ్రా, సిరాజ్ మినహా మిగతా వారంతా దులీప్ ట్రోఫీలో అద్భుతాలు సృష్టిస్తున్నారు. స్పిన్ విభాగంలో రవిచంద్రన్ అశ్విన్, రవీంద్ర జడేజా, అక్షర్ పటేల్, కులదీప్ యాదవ్ కు చోటు దక్కింది.

## గిల్ టీమ్ పై ఇండియా బీ జట్టు గెలుపు



దులీప్ ట్రోఫీ -2024లో ఇండియా - బీ జట్టు ఘన విజయాన్ని సాధించింది. దులీప్ ట్రోఫీలో బోణి సాధించింది. బెంగళూరులోని చిన్నస్వామి మైదానం వేదికగా ఇండియా - ఏ జట్టును 76 పరుగుల తేడాతో మట్టికరిపించింది.. ఇండియా - బీ జట్టుకు అభిమన్యు ఈశ్వరన్ సారధిగా వ్యవహరిస్తున్నాడు. ఇండియా - ఏ జట్టుకు గిల్ సారథ్యం వహిస్తున్నాడు. ఇండియా - బీ జట్టు శనివారం ఆరు వికెట్ల నష్టానికి 150 పరుగులు చేసింది. ఆదివారం ఆ స్కోర్ తో ఆటను ప్రారంభించి 184 రన్స్ కే ఆల్ అవుట్ అయింది. చివరి రోజు 34 పరుగులకే మిగతా నాలుగు వికెట్లను కోల్పోయింది. ఇండియా - ఏ జట్టు బౌలర్ ఆకాశ్ దీప్ కట్టుదిట్టంగా బౌలింగ్ చేశాడు. దీంతో ప్రత్యర్థి జట్టు బ్యాటర్లు ఒకరి వెంట ఒకరు పెవిలియన్ చేరుకున్నారు. ఆకాష్ దీప్ ఏకంగా ఐదు వికెట్లను తన ఖాతాలో వేసుకున్నాడు. ఖలీల్ అహ్మద్ రెండు వికెట్లు సొంతం చేసుకున్నాడు. ఇండియా - బీ జట్టు సెకండ్ ఇన్నింగ్స్ లో రిషబ్ పంత్ 61 రన్స్ చేశాడు. 47 బంతుల్లోనే అతడు ఈ పరుగులు చేయడం విశేషం. సర్ఫరాజ్ ఖాన్ 36 బంతుల్లోనే 46 పరుగులు చేశాడు. అతడి ఇన్నింగ్స్ లో 7 ఫోర్లు, ఒక సిక్సర్ ఉన్నాయి. 275 పరుగుల లక్ష్యం తో ఇండియా - ఏ జట్టు బరిలోకి దిగింది. 78 ఓవర్లలో ఈ లక్ష్యాన్ని చేదించాల్సి ఉండగా.. 198 పరుగులకు కుప్ప కూలింది. కేఎల్ రాహుల్ 57 పరుగులతో టాప్ స్కోరర్ గా నిలిచాడు. ఆకాష్ దీప్ 42 బంతుల్లో 43 పరుగులు చేశాడు. టార్గెట్ చేజ్ చేసే క్రమంలో మయాంక్ అగర్వాల్ మూడు పరుగులకు అవుట్ అయ్యాడు. గిల్ 21 పరుగులు చేసి సౌకర్యవంతంగా కనిపించినప్పటికీ.. అతడు కూడా అవుటయ్యాడు. రియాన్ పరాగ్ (31) గిల్ తో కలిసి జట్టును గెలిపించేందుకు ప్రయత్నించాడు. ఈ క్రమంలో అతడు దూకుడుగా ఆడాడు. స్కోర్ బోర్డును పరుగులు పెట్టించాడు. యష్ దయాల్ బౌలింగ్ లో రియాన్ పరాగ్ అవుట్ అయ్యాడు. ఆ తర్వాత గిల్ కూడా పెవిలియన్ చేరుకున్నాడు.


తెలుగు దినపత్రిక
పీపుల్స్ మోటివేషన్
People's Motivation

## దేవర ప్రీ రిలీజ్ ఈవెంట్‌కు మహేష్ బాబు?



టాలీవుడ్ యంగ్ టైగర్ ఎన్టీఆర్ నటించిన దేవర సినిమా కోసం అభిమానులు చాలా ఈగర్ గా వెయిట్ చేస్తున్నారు. ముఖ్యంగా కొరటాల శివ ఈ చిత్రానికి దర్శకత్వం వహించడంతో లైఫ్ అండ్ డెత్ గా మారిపోయింది. ఈ సినిమా సక్సెస్ అయితే కొరటాల శివ ఇండస్ట్రీలో స్టార్ హీరోగా పేరు పొందుతారు. లేకపోతే సినిమా అవకాశాలు వచ్చేలా కనిపించడం లేదు. దేవర సినిమా ఈనెల 27వ తేదీన ప్రేక్షకుల ముందుకి పాన్ ఇండియా లెవెల్ లో రిలీజ్ కాబోతోంది. జూనియర్ ఎన్టీఆర్కు జోడిగా జాన్వీ కపూర్ నటిస్తున్నది. సైఫ్ అలీ ఖాన్ విలన్ పాత్రలో మొదటిసారి టాలీవుడ్ లో నటిస్తున్నారు. అలాగే మరి కొంత మంది కీలకమైన పాత్రలో నటీనటులు నటిస్తూ ఉన్నారు. ఈ చిత్రానికి సంబంధించి ఇప్పటికే విడుదలైన పాటలు, గ్లింప్స్, పోస్టర్లు సైతం ప్రేక్షకులను బాగా ఆకట్టుకున్నాయి. ఈ సినిమా ప్రమోషన్స్ ని కూడా చిత్ర బృందం వేగవంతం చేస్తోంది ఈనెల 10వ తేదీన దేవర సినిమాకు సంబంధించి ప్రీజ్ ఈ వెంటనే చేయబోతున్నారట. అది కూడా ముంబై ప్రాంతంలో చేయబోతున్నట్లు సమాచారం. దేవర సినిమా ట్రైలర్ ని కూడా చిత్ర బృందం అక్కడే స్టార్ హీరో అయిన మహేష్ బాబు, ఎన్టీఆర్ చేతుల మీదుగా విడుదల చేసేలా ప్లాన్ చేస్తున్నట్లు సమాచారం. గతంలో కూడా జూనియర్ఎన్టీఆర్, మహేష్ బాబు, కలిసి ఒకే వేదిక పై కనిపించారు. కానీ ఇప్పుడు జూనియర్ఎన్టీఆర్ పిలవడంతో మహేష్ బాబు కూడా ఈ చిత్రానికి సంబంధించి ప్రీ రిలీజ్ ఈవెంట్ కి గెస్ట్ గా రాబోతున్నారట.

## 'ఎమర్జెన్సీ' ఆ సీన్స్ కట్ చేయాలనీ ఆదేశం!




స్వీయ దర్శకత్వంలో కంగనా రనౌత్ ప్రధాన పాత్ర పోషించిన 'ఎమర్జెన్సీ' సినిమా సెన్సార్ ఎట్టకేలకు పూర్తయింది.ఆ చిత్రానికి యూ/ఏ సర్టిఫికెట్ జారీ చేసిన సెన్సార్ బోర్డు.. పలు సన్నివేశాల విషయంలో అభ్యంతరం వ్యక్తం చేసింది. ఆయా సీన్స్‌ను తొలగించడమో వాటి స్థానంలో కొత్తవి జోడించడమో చేయాలని చిత్ర బృందానికి సూచించింది. 'ఆపరేషన్ బ్లూస్టార్' ఫుటేజీ అనుమతికి సంబంధించి కొన్ని వివరాలు కోరింది. కట్‌లలో, బంగ్లాదేశ్ శరణార్థులపై పాకిస్తాన్ సైనికులు దాడి చేస్తున్నప్పుడు కొన్ని విజువల్‌లను తొలగించాలని లేదా మార్చాలని జదీఖీజ చిత్రనిర్మాతలను సూచించింది, ప్రత్యేకంగా, ఒక సైనికుడు పసిపాప తలను పగులగొట్టడం మరియు ముగ్గురు మహిళల శిరచ్ఛేదం చేసిన మరొక దృశ్యం.అదనంగా, సినిమాలోని ఒక నాయకుడి మరణానికి ప్రతిస్పందనగా గుంపు నుండి ఎవరైనా అరిచిన శాపాన్ని భర్తీ చేయడానికి కమిటీ చిత్రనిర్మాణాలను కోరింది. ఒక లైన్‌లో కూడా కుటుంబం ఇంటిపేరును మార్చవచ్చు.భారతీయ మహిళలను కించపరిచే విధంగా నిక్సన్ పాత్రను పోషించిన ఒక నటుడు చెప్పిన పంక్తికి సమాచారం అందించాల్సిందిగా చిత్రనిర్మాతలు వివరించారు.భారతదేశంలో చీకటిరోజులుగా పిలిచే ఎమర్జెన్సీ నాటి పరిస్థితుల ఆధారంగా రూపొందిన ఈ సినిమా ప్రచార చిత్రాలు విడుదలవగా.. తమ వర్గం గురించి తప్పుగా చిత్రీకరించారంటూ శిరోమణి గురుద్వారా ప్రబంధక్ కమిటీ (ఎస్‌జీపీసీ) సెన్సార్ బోర్డుకు లేఖ రాసింది. కంగన ఈ విషయంపై హత్య బెదిరింపులు కూడా ఎదుర్కొన్నారు. " సెన్సార్ సర్టిఫికెట్ విషయంలో చాలా నమ్మకంగా ఉన్నా. కానీ, వాళ్లు సర్టిఫికెట్ ఇవ్వడం లేదు. నా సినిమా కోసం నేను పోరాటం చేయడానికి సిద్ధం. ఇందు కోసం న్యాయస్థానాన్ని ఆశ్రయిస్తా" అని చెప్పిన కంగనబాంబే హైకోర్టును సంప్రదించగా ఆమెకు ఊరట లభించలేదు. సెన్సార్ సర్టిఫికెట్ ఇవ్వాలని సెంట్రల్ బోర్డ్ ఆఫ్ ఫిల్మ్ సర్టిఫికేషన్ (సీబీఎఫ్‌సీ) తాము ఆదేశించలేమని బాంబే హైకోర్టు స్పష్టం చేసిన సంగతి తెలిసిందే.



## మరో ఫ్లాప్ నుండి తప్పించుకున్న శ్రీలీల..!?

శ్రీ లీల... స్టార్ హీరోయిన్. అతి చిన్న వయసులో స్టార్ స్టేటస్ అందుకున్న హీరోయిన్, ఆ మాటకు వస్తే తెలుగు అమ్మాయి కూడా ఈ అందాల భామ అని చెప్పాలి. 'పెళ్లి సందడి'తో శ్రీ లీల తెలుగు చిత్రసీమలో కథానాయికగా అడుగు పెట్టారు.అయితే... అప్పటికే ఆవిడ కన్నడలో సినిమాలు చేశారు. 'పెళ్లి సందడి' తర్వాత శ్రీ లీల వెనక్కి తిరిగి చూసుకోవాల్సిన అవసరం రాలేదు. వరుస సినిమాలు చేశారు. ఇప్పుడు ఆవిడకు హిందీ, తమిళసినిమా అవకాశాలు వస్తున్నాయి. త్వరలో తమిళ తెరకు శ్రీ లీల పరిచయం కానున్నారని సమాచారం. శివ కార్తికేయన్ సినిమాతో తమిళ తెరకు శ్రీ లీల. తెలుగు ప్రేక్షకులకు సైతం సుపరిచితుడైన తమిళ కథానాయకుడు శివ కార్తికేయన్. 'రెమో', 'వరుణ్ డాక్టర్', 'డాన్' సినిమాలతో తెలుగులోనూ ఆయన విజయాలు అందుకున్నారు. 'జాతి రత్నాలు' ఫేమ్ కేవీ అనుదీప్ దర్శకత్వంలో 'ప్రిన్స్' సినిమా చేశారు. ఇప్పుడు ఆయనకు జంటగా తమిళ చలన చిత్ర పరిశ్రమకు శ్రీ లీల పరిచయం అవుతున్నారని సమాచారం. ఇదిలాఉంటే శ్రీలీల ఒక ఫ్లాప్ సినిమా నుంచి తప్పించుకుందని తెలుస్తుంది. కోలీవుడ్ స్టార్ హీరోదళపతివిజయ్ వెంకట్ ప్రభు కాంబినేషన్ లో వచ్చిన గోట్ సినిమా ఈమధ్యనే రిలీజైంది. ఈ సినిమాలో త్రిష ఒక స్పెషల్ సాంగ్ రిలీజ్ చేసింది. ఈ సాంగ్ కి ముందు శ్రీ లీలని అనుకున్నారు స్టార్ సినిమా అంటే నో చెప్పకుండా చేయాల్సి ఉన్నా కూడా శ్రీలీల మాత్రం అందుకు నిరాకరించింది.

## ఆధారాలతో సహా అడ్డంగా దొరికిపోయాడుగా!



రాజ్ తరుణ్ – లావణ్య వ్యవహారానికి ఇక తెరపడింది, ఇక రోజు టీవీ లో డిబేట్స్ చూసే బాధ తప్పింది అని అనుకుంటున్న ఆడియన్స్ కి ఇప్పుడు మరో ట్విస్ట్ తగిలింది. హీరోయిన్ మాల్వీ మల్హోత్రాతో రాజ్ తరుణ్ ముంబై లోని ఒక ప్రైవేట్ హోటల్ గదిలో లో కలిసి ఉన్న సమయాన్ని గమనించి లావణ్య అక్కడికి వెళ్ళింది. నేరుగా గదిలోకి వెళ్లి మాల్వీ మల్హోత్రా ని అడ్డమైన బూతులు తిడుతూ, రాజ్ తరుణ్ ని 'ఇక పదా నువ్వు..బట్టలు సర్దుకో' అంటూ రచ్చ చేసింది. రాజ్ తరుణ్ కూడా సీరియస్ గానే రియాక్ట్ అయ్యాడు, గొడవ పెద్దది అవుతుండడం గమనించి మాల్వీ మల్హోత్రా రాజ్ తరుణ్ ని గదిలోకి పంపించింది. ఆ తర్వాత ఆ గొడవ మొత్తాన్ని ఆమె ఒక్కటే హ్యాండిల్ చేసింది.ఇదంతా పక్కన పెడితే నేడు లావణ్య మరో బాంబు పేల్చింది. ఆమె మాట్లాడుతూ 'ఒకప్పుడు రాజ్ తరుణ్ ని నేనే పోషించాను. రెండు సంవత్సరాల పాటు ఆయనకి సినిమాలు లేవు. దీంతో అద్దె ఇంటికి మేము మారాల్సి వచ్చింది. నెల తిరిగే లోపు అద్దె 60 వేలు కట్టాల్సి వచ్చేది. అవన్నీ నేనే చూసుకున్నాను. మా తల్లితండ్రులు రాజ్ తరుణ్ కి అవసరం పడినప్పుడు వాళ్లకు ఉన్న స్థలాలను అమ్మేసి ఆయనకి 70 లక్షల రూపాయిలు ఇచ్చాడు. దానికి సంబంధించిన సాక్ష్యాలు, అకౌంట్ డీటెయిల్స్, స్క్రీన్ షాట్స్ అన్ని నా దగ్గర ఉన్నాయి, త్వరలోనే బయటపెడుతాను. ఇన్నేళ్లు కలిసి కాపురం చేసి, ఇప్పుడు నేను వద్దు అంటాడా?, అసలు వదిలే సమస్యే లేదు' అంటూ ఆమె మీడియా ముందుకు వచ్చి చెప్పుకుంది.



## ఓటిటిలోకి సరిపోదా శనివారం..!

నాచురల్ స్టార్ నాని ప్రధాన పాత్రలో, దర్శకుడు వివేక్ ఆత్రేయ దర్శకత్వంలో తెరకెక్కిన యాక్షన్ ఎంటర్టైనర్ సరిపోదా శనివారం చిత్రం బాక్సాఫీస్ వద్ద భారీ వసూళ్లతో దూసుకు పోతుంది. ఈ చిత్రం ఓవర్సీస్ లో కూడా సూపర్ రెస్పాన్స్ ను సొంతం చేసుకుంది. ఈ చిత్రం నార్త్ అమెరికాలో తాజాగా 2 మిలియన్ డాలర్ల క్లబ్ లో చేరింది. నాని కెరీర్ లోనే అత్యంత వేగంగా 2 మిలియన్ డాలర్ల క్లబ్ లో చేరిన చిత్రంగా సరిపోదా శనివారం చిత్రం నిలిచింది. హీరోనాని బ్యాక్ టు బ్యాక్ మూవీస్ హిట్స్ సాధించడం పట్ల అభిమానులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. ప్రియాంక మోహన్ హీరోయిన్ గా నటించిన ఈ చిత్రంలో విలక్షణ నటుడు ఎస్‌జే సూర్య విలన్ పాత్రలో నటించాడు. జేక్స్ బెజోయ్ సంగీతాన్ని అందించిన ఈ చిత్రాన్ని డీవీవీ ఎంటర్టైన్మెంట్ బ్యానర్ పై డీవీవీ దానయ్య నిర్మించాడు. ప్రస్తుతం థియేటర్లలో కాసుల వర్షం కురిపిస్తోన్న సరిపోదా శనివారం కు సంబంధించి ఒక ఆసక్తికరమైన వార్త వినిపిస్తోంది. అదేంటంటే.. నాని మరికొన్ని రోజుల్లోనే ఓటీటీలోకి రాబోతుందట. సరిపోదా శనివారం డిజిటల్ స్ట్రీమింగ్ హక్కులను ప్రముఖ ఓటీటీ సంస్థ నెట్ ఫ్లిక్స్ భారీ మొత్తానికి సొంతం చేసుకుంది. సాధారణంగా థియేటర్లలో విడుదలైన ఎనిమిది వారాల తర్వాత ఓటీటీ లోకి రావాలని నిబంధనలు ఉన్నాయి. కానీ సరిపోదా శనివారం మూవీ విషయంలో మాత్రం థియేట్రికల్ రిలీజ్ తర్వాత నాలుగు వారాలకే స్ట్రీమింగ్ కి తీసుకొచ్చేలా డీల్ జరిగిందని వినిపిస్తున్నాయి. ఆ లెక్కన చూసుకుంటే సెప్టెంబర్ 27వ తేదీ నుంచే ఈ ఓటీటీలోకి వస్తోందన్న ఊహాగానాలు వినిపిస్తున్నాయి. అయితే ప్రస్తుతం నాని కు కలెక్షన్లు ఏ మాత్రం తగ్గడం లేదు. పైగా ఇప్పుడు పోటీగా పెద్ద లు కూడా లేవు. కాబట్టి సరిపోదా శనివారం మరికొన్ని రోజుల పాటు ఇదే రన్ ను కొనసాగించవచ్చు..!!

Printed, Published and Owned by M.RAMESH, H.No. 87/-569, Ground floor, Madhavanagar, Kurnool City, Kurnool - 518002, Andhrapradesh State, and Printing at PSR Printers, No.87-569, Beside, Chenchureddy Apartment, Madhava nagar,Kurnool - 518002 District, Andhrapradesh, Published from H.No. H.No. 87/-569, Ground floor, Madhavanagar, Kurnool City, Kurnool - 518002, Andhrapradesh, Editor : M.RAMESH, Mob : 8008622746,E-mail : peoplesmotivation22@gmail.com